రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

3rd ANNIVERSARY CELEBRATIONS

గత రెండు సంవత్సరాలుగా ఆదరించిన పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు కృతజ్ఞతలు

ఎడిటర్ - చల్లా శ్రీకాంత్,
చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు





RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 160 | బుధవారం 18 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 160 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 WEDNESNDAY february 2026 | PAGES : 8 | Rs :2-


## మహాపరాధం-కల్తీ గాళ్లను వదలొద్దు-సీఎంకు మఠాధిపతి లేఖ..!



అమరావతి: ఏపీలో తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై సిట్ నివేదిక నేపథ్యంలో మఠాధిపతులు, స్వామీజీలు రగిలిపోతున్నారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూను కల్తీ చేసిన నిందితుల్ని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే రాజకీయంగా రగడ జరుగుతున్నా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దంటూ వారు సీఎం చంద్రబాబును కోరుతున్నారు. ఈ మేరకు తాజాగా రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర స్వామి సీఎంకు లేఖ రాశారు. శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై స్పందించిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుభుదేంద్ర తీర్థ శ్రీపాద.. జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా గతంలో క్షమించరాని నేరం చేశారని ఆయన తెలిపారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి మహా పాపానికి ఒడిగట్టిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సమర్పించే లడ్డు ప్రసాదంలో గతంలో కల్తీ పదార్థాలు ఉపయోగించారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని స్వామి లేఖలో తెలిపారు. కోట్లాదిమంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాదాన్ని అపవిత్రం చేయడం క్షమించరాని అపరాధమన్నారు. మహా నైవేద్యాన్ని అపవిత్రం చేయడం అత్యంత పాపభూయి ష్టమైన చర్య అన్నారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కేంద్రంగా ఉన్న మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులుగా, ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మో రక్షతి రక్షితః అనే సూక్తిని గుర్తుచేస్తూ, ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించాలన్నారు. నిష్పాక్షిక విచారణ జరిపి, కోట్లాది మంది హిందువుల మనోభావాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుని సనాతన హిందూ ధర్మ విలువలను పరిరక్షించాలని కోరారు.

## తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీ దొంగ ఏడుపు

- సిగ్గుపడాల్సింది పోయి ఎదురుదాడి చేస్తున్న వైసీపీ నేతలు
- లడ్డూ కల్తీ నిజం...అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని అంగీకారం
- హెరిటేజ్‌పై ఆరోపణలు - ఆధారాలు ఎక్కడ? కల్తీతో సంబంధం లేని సంస్థను లాగి దృష్టి మళ్లింపు
- హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు
- నిజం దాగదు, బాధ్యులపై చర్యలు తప్పవని మండలిలో హెచ్చరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మంగళవారం శాసనమండలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ ఎమ్మెల్సీలపై, ఆ పార్టీ నేతలపై ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అప్పటి టీటీడీ చైర్మన్ స్వయంగా ఒప్పుకున్న వాస్తవాన్ని దాచిపెట్టి, సిగ్గుపడాల్సింది పోయి వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడులు చేయడం, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. కల్తీ జరిగిందని ఒప్పుకున్న తర్వాత కూడా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కుట్ర రాజకీయాలు చేయడం వైసీపీ తీరుకు నిదర్శనమన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా లడ్డూ కల్తీ విషయాన్ని ఒప్పుకున్నారు అనే నిజాన్ని ప్రజలు మరచిపోరన్నారు. అయినా ఈ రోజు అదే వైసీపీ నేతలు దాన్ని మళ్లించేందుకు కొత్త ఆరోపణలు తీసుకురావడం, నిజాలను వక్రీకరించడం అత్యంత ఖండనీయం అని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనం అని విమర్శించారు. హెరిటేజ్ ఇష్యూపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని మంత్రి సూటిగా ప్రశ్నించారు. కల్తీతో ఎలాంటి సంబంధం లేని హెరిటేజ్ సంస్థ పేరును లాగడం ద్వారా అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా, నైతికంగా సమాధానం చెప్పాల్సిందే అని హెచ్చరించారు. అదే విధంగా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదు? అని మంత్రి ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ఎందుకంటే హిందువుల మనోభావాలను దెబ్బతీసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అని వ్యాఖ్యానించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు వంటి పవిత్ర సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ



జరిగిందని ఒప్పుకున్న వాస్తవం నుంచి తప్పించుకునే ప్రయత్నాలు ఎంత చేసినా నిజం దాగదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది



కేసీఆర్ లాంటి ్గ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

## రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదు

### ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీరు

హైదరాబాద్: తొర్రూరులో జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక తీరును చూశాక రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో 16 వార్డులకు గాను 9 బీఆర్ఎస్, 7 కాంగ్రెస్ గెలుచుకున్నాయి. ఎక్స్అఫీషియో ఓట్లతో కలిపి రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. దీంతో లాటరీ తీయడంతో కాంగ్రెస్ రెండో వార్డు కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ చైర్మన్ అయ్యారు. చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తొర్రూరులో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఓ సమయంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ మున్సిపాలిటీని దక్కించుకుంది .తొర్రూరు మున్సిపాలిటీని కోల్పోవడంతో ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. రేయింబవళ్లు పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలని రోదిస్తూ అక్కడున్న పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల తీరు సరిగ్గా లేదని అన్నారు. ఇంత అరాచకంగా ఎన్నికలు నిర్వహించడమేమిటని ప్రశ్నించారు. కార్యకర్తలు తెగించి పోరాడారని అన్నారు. పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా పని చేశారని అసహనం వ్యక్తం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత దగా, మోసం



చూడలేదని కన్నీరు పెట్టుకున్నారు. ఎన్నిక అప్రజాస్వామికంగా నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి చూస్తుంటే రాజకీయాల్లో ఉండాలో, వద్దో కూడా అర్థం కావడం లేదని అన్నారు. తొర్రూరు ప్రజలు తమకు పట్టం కడితే ఈ ప్రభుత్వం అన్యాయంగా మున్సిపాలిటీని దక్కించుకుందని అన్నారు. తనను, తన భార్యను అన్యాయంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొర్రూరులోని తన కార్యాలయానికి కూడా వెళ్లనీయడం లేదని ఆరోపించారు. విప్ జారీ చేయకుండా అన్యాయంగా అరెస్టు చేశారని అన్నారు.

## లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

హైదరాబాద్,:హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రెడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత




రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

## మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

### ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# వివిధ రంగాలలో ఉత్తమ సేవ అందించిన వారికి రోటరీ సేవా పురస్కారాలు

## యువజన వారోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం: ఉత్తమ సేవలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 17: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా రోటరీ క్లబ్ పనిచేస్తుంది అని రోటరీ 3150 డిస్టిక్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ యువజన వారోత్సవాలలో భాగముగా పట్టణములోని వివిధ పాఠశాలల విద్యార్థుల నైపుణ్యం వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించటం జరిగింది అన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు ప్రధానం చేశారు. అంతే కాకుండా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను 5 మందిని ఎంపిక చేసి వారిని ఘనముగా సత్కరించారు. రోటరీ ద్వారా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు 9 -15 సంవత్సరాలు లోపు ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలకు సుమారు పదివేల మందికి రూ 5 వేలు విలువ చేసే వ్యాక్సిన్ అందించటం జరిగిందన్నారు. గత సంవత్సరం లో బాపట్ల రోటరీ వారు ఏర్పాటు చేసిన రోజంతా కేరింత కార్యక్రమం రోటేరియన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. 1957 సంవత్సరంలో రోటరీ క్లబ్ స్థాపించబడిందని, అప్పటినుండి పోలియో రహిత సమాజం దిశగా గ్రామాలలోని పేద ప్రజలకు పోలియో రాకుండా పోలియోను తరిమికొట్టడమే లక్ష్యంగా





రోటరీ క్లబ్ నిలిచిందన్నారు. బాపట్ల రోటరీ సభ్యులు ప్రతీ ఒక్క సభ్యులు 50 డాలర్లు రోటరీ ఫౌండేషన్ కు అందించటం చాలా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, ఒకేషనల్ సర్వీస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్ రోటరీ సభ్యులు హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, ఖాసిం, ఉపేంద్ర గుప్తా, కొల్లా శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాసరావు, కృష్ణా రావు, సుధీర్ కుమార్, తోట కృష్ణ మూర్తి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఫ్రెండ్స్ చేయూత

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 17: బాపట్ల పట్టణం భీమవారి పాలెం కు చెందిన కారుమూరి సతీష్ విద్యుత్ షాక్ తో చనిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మృతిని కర్మకాండలకు ఖర్చులలో భాగంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు భీమా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కారుమూరి సతీష్ విద్యుత్ షాక్ తో చనిపోవడం బాధాకరమన్నారు. కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం ఎన్నో విధాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పేదరికంతో ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని పలువురు కొరగా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బంద్రెడ్డి గోపి ఆదేశాలతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇబ్బందులలో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందుకు వస్తూ సభ్యుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రానున్న రోజుల్లో పేదలకు ఆర్గనైజేషన్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బంద్రెడ్డి అంకమ్మరావు, కొత్త మల్లికార్జునరావు, అక్కి శ్రీను, కోడి రెక్క రవి, బొగ్గవరపు శివ, మచ్చ కృష్ణారెడ్డి, చామర్తి సుబ్బారావు, తన్నీరు గోపి, నరాలశెట్టి నాగరాజు పాల్గొన్నారు.



# బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

## అర్హులందరికీ బ్యాంకర్ల రుణాలు మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 17: బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డీసీసీ (ఐజజ) కమిటీ, డీఎల్ఆర్‌సీ (ఋా=జ) బ్యాంకర్లు తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. డి సి సి మరియు డి యల్ ఆర్ సి సమావేశాలకు బ్యాంకు మేనేజర్లు తప్పకుండా హాజరు కావాలన్నారు. 2025 - 26 సంవత్సరం కు సంబంధించి జిల్లా ప్రణాళిక డిసెంబర్ 31 నాటికి రూ.15819.77 లక్ష్యంకాగా,ఇప్పటి వరకు రూ.16663.34 సాధించి, 105 శాతం సాధించడం జరిగిందని లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కలెక్టర్ కు వివాటించారు. ముఖ్యంగా వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సంఘాలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులకు రుణాల సకాలంలో మంజూరు విషయంలో బ్యాంకులు చురుకుగా వ్యవహరించాలన్నారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, పీఎంఎఫ్‌బీవై, పీఎంఈజీపీ, స్టాండ్ అప్ ఇండియా వంటి పథకాలలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంభందిత బ్యాంకు అధికారుల ను ఆదేశించారు. రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు లక్ష్యాలకు అనుగుణంగా జారీ చేయాలన్నారు. జిల్లాలో బ్యాంకుల సీడీ రేషియో (జఠీవసఠ-ఐవజూశింఠ ఝఙశీ) స్థితిగతులను సమీక్షిస్తూ, రుణాల మంజూరులో మెరుగైన పనితీరు కనబరచాలని యల్ డి యం ను బ్యాంకు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలని, బ్యాంకర్లు శాఖలతో సమన్వయం చేసుకొని అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. డిఆర్డీఏ, మెప్మా,గృహ నిర్మాణ సంస్థ,వ్యవసాయ ఉద్యాన,పశు సంవర్ధక,మత్స్య,పరిశ్రమల శాఖల అధికారుల పరిధిలో ఉన్న పెండింగ్ లో దరఖాస్తులు బ్యాంకు అధికారుల తో మాట్లాడి నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ కృష్ణ, ఆర్ బి ఐ, యల్ డి ఓ.పి.యలమంద, డి సి సి కన్వీనర్ మాధురి,టి,జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల,మత్స్య శాఖ ఏ డి,గాలి దేవుడు, పి డి లు డిఆర్డీఏ మెప్మా,సింగయ్య, ఆనంద సత్యపాల్, పశు సంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల లక్ష్యాలకు విజయ కిరీటం అందించిన ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతి

రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 17 : ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు ఆల్ ఇండియా స్థాయిలో కేరాఫ్ అడ్రస్ శ్రీ సరస్వతీ విద్యా సంస్థలు. ఈరోజు ప్రకటించిన జేఈఈ మెయిన్ (సెషన్-1) 2026 పరీక్ష ఫలితాల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో ప్రకాశం జిల్లాలో 99.56 టాప్ పర్సంటేజ్ తో మరో మారు భారత దేశ స్థాయిలో చరిత్ర సృష్టించి విద్యార్థుల లక్ష్యాలకు విజయ కిరీటం అందించిన ఏకైక విద్యాసంస్థ శ్రీ సరస్వతి అత్యుత్తమ పర్సంటేజ్ సాధించిన మా విద్యార్థులు 1.వై .రితీష్ కుమార్ రెడ్డి. 26 0 310 429462. 99. 56 డిస్టిక్ ఫస్ట్. 2.ఎం .వెంకట విష్ణు 260 310 6570 55.98. 28 డిస్టిక్ సెకండ్.3 ఎల్ .వెంకటేశ్వర్ రెడ్డి 260 31066532. 97.82 డిస్టిక్ థర్డ్. 4.కె .అవినాష్ రెడ్డి 260310 515 829 .97.37 డిస్టిక్ ఫోర్త్ . సంకల్పం మరియు సిస్టమాటిక్ ప్రిపరేషన్ మరియు స్మార్ట్ టెస్టింగ్ స్ట్రాటజీ




శ్రీ సరస్వతి అకాడమిక్ ప్రోగ్రాం యొక్క పార్టీష్టతకు నిదర్శనం .మరియు...90 పర్సంటే జ్ పైన సాధించిన మా విద్యార్థులు : 21 మంది.85 పర్సంటేజ పైన సాధించిన మా విద్యార్థులు : 47 మంది. 80% పైన సాధించిన మా విద్యార్థులు : 77 మంది జేఈఈ అడ్వాన్స్-20 26 కు క్వాలిఫై కు అవకాశం ఉన్న మా విద్యార్థులు : 165 మంది ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ నిరంతర సాధన, నిపుణులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, సిస్టమాటిక్ ప్రాక్టీస్ టెస్టులు మరియు క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఆల్ ఇండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు రావడానికి సహకరించిన మా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు మరియు ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన మా డైరెక్టర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా స్కూలు యాజమాన్యంలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఏ. గణేష్ రెడ్డి, ఏ .గంగా శంకర రెడ్డి, బీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కంభంలోని పలు లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎస్సై శివకృష్ణారెడ్డి



రాయల్ జర్నలిజం ( కంభం) ఫిబ్రవరి 17 : కంభంలోని పలు లాడ్జిలలో కంభం మండలం ఎస్సై శివ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టామన్నారు. లాడ్జిల్లో బస చేసిన వారి వివరాలను ఐడి కార్డులను రిజిస్టర్లను ఎస్సై శివకృష్ణారెడ్డి క్షుణ్ణంగా పరిశీలించారు. లాడ్జిల యజమానులకు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అనుమానత వ్యక్తులు ఎవరైనా లాడ్జీలకు వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సలకలవీడు కలగొట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది ఏవో అబ్దుల్ రఫీక్



రాయల్ జర్నలిజం (బేస్తవారిపేట) ఫిబ్రవరి 17 :బేస్తవారిపేట మండలంలోని సలకళవీడు మరియు కలగొట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఏపీ ఎఫ్ ఆర్ నందు (ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ యాప్ ) పొలం ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేసినారు. వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందవలెనని తెలియ జేయడం జరిగింది. భవిష్యత్తులో పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ నిధులు మం జూరు చేయుటకు ఈ విశిష్ట సేవా సంఖ్య తప్పనిసరి. కావున మండలంలోని రైతు లందరూ ఇంకనూ రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు వారికి సంబంధించిన రైతు సేవా కేం ద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ రైతు సేవ కేంద్రం సిబ్బ ంది నాగవర్ధన్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ ఆది గణేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశంతో కమిషనర్ , కౌన్సిలర్ వార్డుల పర్యటన



రాయల్ జర్నలిజం (గిద్దలూరు) ఫిబ్రవరి 17 : మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం 11వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఈ .వి రమణ బాబు విస్తృతంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్ ఎలిశెట్టి వెంకటప్ప , సాగనబోయిన రమేష్ పాల్గొని,వార్డు పరిధిలోని కాలనీలు, అంతర్గత రోడ్లు, పారిశుధ్య పరిస్థితి, చెత్త సేకరణ, డ్రైనేజ్ లైన్లు మరియు తాగునీటి సరఫరా అంశాలను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మార్గదర్శకత్వంలో పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, చెత్త సేకరణను ప్రతిరోజూ సమర్థవంతంగా, నిర్వహించాలని సూచించారు. డ్రైనేజ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. కౌన్సిలర్ లొక్కు రమేష్ మాట్లాడుతూ 11వ వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప , సాగనబోయిన రమేష్ , అదికార సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఏకీకృత కుటుంబ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 17: సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని బాపట్ల జిల్లా అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ఆదేశించారు. మండలంలోని కొత్తపేట పంచాయితీ పరిధిలోని స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 3సచివాలయాల పరిధిలో సచివాలయాల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె మంగళవారం సమీక్షించారు. సర్వే ముగిసిన అనంతరం ప్రతి కుటుంబానికి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే స్మార్ట్ కార్డులను అందిస్తారన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించడం జరుగుతుందన్నారు. తద్వారా సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో జున్ను మరియమ్మ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాషన్ మోడలింగ్‌లో ఫైనలిస్ట్ అవార్డు సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 17: ఇటీవల విశాఖపట్టణంలో నిర్వహించిన ఫ్యాషన్ మోడలింగ్‌లో స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో సియస్ఇ ఐఒటి విభాగంలో నాల్గవ సం. చదువుతున్న విద్యార్థి పి. డోల్‌నాథ్ రానించి ఫైనలిస్ట్ అవార్డును సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు కాలేజీలో మంగళవారం జరిగిన అభినందన సభలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు, సియస్ఇ ఐఒటి విభాగాధిపతి డా. యస్. ఇంద్రనీల్, అక్రిడిటేషన్స్ డైరక్టర్ డా. సి. సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ వి. దొర నాగ సాయినాద్, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పి. డోల్‌నాథ్‌కు అభినందనలు తెలియజేశారు.

# వన్ స్టిట్యూట్ - వన్ ఆఫీసర్

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 17 : ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకి కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో విద్యార్థులకి కచ్చితంగా అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు స్పష్టం చేసారు. మంగళవారం ఉదయం నాగులుప్పలపాడు మండలం ,పోతవరం గ్రామంలో బీ.సీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ ఇనిస్ట్యూషన్ - వన్ ఆఫీసర్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పోతవరం గ్రామంలోని బీసీ వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందని చెప్పారు. వసతి గృహం లోని బాత్రూమ్స్, స్నానపు గదులు, వంట గది,



విద్యార్థులు పడుకునే గదులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడారు. రోజు మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా , రోజూ పరిసరాలు ఇలానే పరిశుభ్రంగా ఉంటున్నాయా లేక మేము వస్తున్నామని ఇలా ఉంచారా అని అడిగారు. విద్యార్థులు రోజూ ఇలాగే ఉంటుంది సార్ అని చెప్పారు. వసతి గృహాలలో లోపాలని గుర్తించి ,వాటిని సరిదిద్దడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, లేకుంటే చర్మ వ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. విద్యార్థులకి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని క్రమశిక్షణ కలిగి ఉండి చక్కగా చదువుకోనీ ఉన్నత స్థాయి కి రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి నెల డాక్టర్ వచ్చి ప్రతి విద్యార్థినీ పరీక్షించి వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న విద్యార్థులను గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ,ఏదన్న సమస్య ఉంటే వెంటనే స్థానిక తహసీల్దార్ కి తెలియజేయాలని వార్డెన్ కి చెప్పారు.

**అంగన్వాడీ కేంద్రం తనిఖీ**

నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.పిల్లలకి



అందించే ఆహారం,కోడి గుడ్లను ఆయన పరిశీలించారు. పిల్లలకి , గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పిల్లల ఎత్తు , బరువులను రిజిస్టర్ లో నమోదు చేసిన విధంగా ఉన్నాయా లేక తేడా ఉందా అని ఆయన ఎత్తు,బరువు మిషన్ల ద్వారా పరీక్షించారు. ఎప్పటికప్పుడు పరీక్షిస్తా ఉండాలని, అతి తక్కువ బరువులు ఉన్న పిల్లల్ని సాధారణ ఆరోగ్య కేంద్రాలకు కాకుండా చీ=జ సెంటర్స్ కీ మాత్రమే పంపాలని ఆయన ఆదేశించారు . పిల్లల పెరుగుదల, చదువు వివరాలను తల్లి దండ్రులకి తెలియజేయాలన్నారు. నిత్యం సూపర్ వైజర్ లు, సి.డి.పీ.ఓ లు అంగన్వాడీ కేంద్రాలని తనిఖీ చేసి లోపాలను గుర్తించి వెంటనే సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా....

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 17 :

అంగన్వాడిలలోని చిన్నారుల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించాలని సి.డి.పి.ఓ.లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వయసుకు తగినట్లుగా పిల్లల బరువు, ఎదుగుదల ఉండాలన్నారు. పోషకాహార లోపం, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఇలాంటి పిల్లలు ఉన్న అంగన్వాడి కేంద్రాలతో పాటు సూపర్వైజర్లు లేని ప్రాంతాల్లోని అంగన్వాడీ



కేంద్రాలపైనా సిడిపిఓలు మరింత దృష్టి సారిచాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు మంచి ఆహారాన్ని ఎన్.ఆర్.సీ.లో కాకుండా స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, లేదా చిన్నారుల ఇంటి వద్దే అందించేందుకు ప్రభుత్వపరంగా ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. ఈ విధంగా బాధపడుతున్న చిన్నారులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి.ఎస్.ఆర్ ) ద్వారా సహాయం లభించేలా తాను కూడా చర్యలు తీసుకుంటానన్నారు. సి.డి.పి.వో.లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అంగనవాడి సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ .బి.చిన ఓబులేసు, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి పాల్గొన్నారు.

# పెండ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 17:

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు మద్దు బదిరీ నారాయణ పెండ్లి రోజు సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బదరీనారాయణ ఆర్థిక సహకారంతో గ్రౌండ్ నందు విఠల్ నగర్ ఎస్ఏఆర్ఆర్ఎం హైస్కూలుకు 700 లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు రూ. 7వేలు, శ్రీకృష్ణ గోశాలకి రూ. 2,616, రాధాక్రిష్ణ మందిరంలో అన్నదానానికి రూ. 5వేలు, గవర్నమెంట్ హాస్పిటల్లో అన్నదానం చేయుటకు రూ. 2,500 నగదు అందజేశారు. అనంతరం వాకింగ్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదరీనారాయణకు వాకింగ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, సుబ్బారావు, నాగేశ్వరరావు, రామారావు, ప్రసాదరావు, హనుమంతరావు, మురళీకృష్ణ, రమేష్, రవి, భాస్కర్, శ్రీనివాసరావు, తుకారాం, చెంగల రాయుడు, చలపతి, రమణారావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.



# చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 17: మండలంలోని రామన్నపేట పంచాయతీ రావూరిపేట నందు దేవాంగ సామాజిక వర్గానికి చెందిన 10 ముఠా అమ్మవారి ఇంటి కుటుంబ సభ్యులు మంగళవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగ చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు జరిపి తదనంతరం భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. డి. వెంకట సుబ్బారావు, డి. తాతయ్య, డి. హేమసుందర్ రావు, డి. వాసు, డి. బాలభాస్కరరావు, డి. హేరంభరావ్, డి. భీమయ్య, డి. శంకర, డి. సోమాజీ, డి. విజయ్, డి. రాజేష్, డి. హరినాథ్, డి. లీలా ప్రసాద్, అరుంధతి, శేషబాంబ, విజయ్ కుమారి, భాగ్యలక్ష్మి, భువనేశ్వరి, రమాదేవి, సుజాత, నాగమల్లేశ్వరి, సత్య దీపిక, విజయ, సుధారాణి, సేనాధిపతులు, ముఠా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజానికి రెడ్ క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయం: కలెక్టర్




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 17:సమాజానికి రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన శిక్షణ, సమావేశ మందిరాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. విపత్కర పరిస్థితులలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిష్ణాతులైన వారిని రెడ్ క్రాస్ సంస్థ సిద్ధం చేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయాలు, ప్రాణాపాయ పరిస్థితిలలో ఉన్న ప్రజలను కాపాడటమే రెడ్ క్రాస్ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి నిష్ణాతులైన యోధులను సిద్ధం చేయడం అభినందనీయమన్నారు. సంస్థ సేవలు మరింత విస్తృతం కావాలన్నారు. నెల రోజుల్లో నాలుగు పర్యాయాలు శిక్షణలు ఇవ్వడానికి రెడ్ క్రాస్ ప్రణాళికతో పనిచేస్తుందన్నారు. 60 మందికి సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు శిక్షణలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, నాయకులు శివన్నారాయణ, రమణబాబు, చీరాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్రా




రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 17 :ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ప్రకాశం భవనం నుంచి మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హౌసింగ్, సచివాలయాల సేవలు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పారిశుద్ధ్యము, స్వమిత్వ సర్వే, ఇంటి పన్నుల వసూలు, అక్షర ఆంధ్ర, విద్యా, వైద్యం, డ్వామా, పంచాయతీరాజ్ పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మన్, పి.ఎం.ఏ.వై.-2.0 పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలలో కూడా వేగం పెంచాలని స్పష్టం చేశారు. సచివాలయాల సిబ్బందితో చేయిస్తున్న సర్వేలను కూడా ఈ నెలాఖరు నాటికి ముగించాలన్నారు. ఇంటి పన్నుల వసూలులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయాలని, వారిని పబ్లిక్ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసేలా ఎంఈఓలు తమ పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్గా సందర్శించాలని ఆయన చెప్పారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను సమర్ధంగా వినియోగించుకునేలా పెండింగ్ పనులను పూర్తి చేయాలని పంచాయతీరాజ్, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో రేణుక, ఆర్.ఐ.ఓ. ఆంజనేయులు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, డిఆర్డిఏ పిడి నారాయణ, సిపిఓ సుధాకర్ రెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్తమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో హైటెన్షన్.. మంత్రి వివేక్, ఎంపీ వంశీ కార్లపై రాళ్ల దాడి..!

హైదరాబాద్: మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో హైటెన్షన్ నెలకొంది. మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహీకి దిగాయి. మంత్రి వివేక్ కారుపై బీఆర్ఎస్ మద్దతుదారులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మంత్రి వివేక్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఎన్నిక జరగుతుండగా.. ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.తెలంగాణలో మున్సిపాలిటీల్లోని ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. సోమవారం వివిధ కారణాలతో వాయిదా పడిన మున్సిపాలిటీల్లో ఇవాళ ఉదయం అధికారులు ఎన్నికకు ఏర్పాటు చేశారు. అయితే ఈ ఎన్నిక పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రసాభాసగా మారింది. ఎక్స్ అఫీషియో హోదాలో తమ ఓటు హక్కు వినియోగించుకోవటానికి క్యాతనపల్లి చేరుకున్న కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ వంశీ కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మంత్రి వివేకా కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. పరిస్థితి అదుపు తప్పటంతో పోలీసులు లాఠీచార్జి చేసి వారిని చదరగొట్టారు. ఈ ఘటనలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు.ఇక రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోనూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ పార్టీల మధ్య పోటాపోటీ నెలకొనడంతో ఎన్నిక రసవత్తరంగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ సభను హోరెత్తించారు. కొందరు కౌన్సిలర్లు కౌన్సిల్ హాలులోని కుర్చీలను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గొడవను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట, లోపల భారీగా పోలీసులను మోహరించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. చేతులెత్తి ఛైర్మన్‌ను ఎన్నుకోవాలని సూచించారు. అయితే అందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రహస్య ఓటింగ్ నిర్వహించాలని పట్టుబట్టారు. ఎన్నికల నియమావళి ప్రకారమే ఓటింగ్ జరగాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు గొడవకు దిగటంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరు పార్టీల మధ్య ఘర్షణలు జరుగుతున్నప్పటికీ.. రిటర్నింగ్ అధికారి ఓటింగ్ ప్రక్రియను కొనసాగించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నం




మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మూడో వార్డు మెంబర్ టేకుల సుదర్శన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 20కి వాయిదా వేశారు.

# పట్టుకున్న పెద్దపులిని మొత్తానికి వదిలేశారు..

## పాపికొండల దగ్గర మెడలో రేడియా కాలర్ కట్టి

అమరావతి : ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జనాల్ని వణికించి పెద్దపులిని అటవీ ప్రాంతంలో వదిలేశారు. పులి మెడలో రేడియో కాలర్ కట్టి తీసుకెళ్లి పాపికొండల అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ పులి కదలికల్ని పరిశీలించేందుకు ఇలా చేశారు. వారం పాటూ ఈ పులి జనాల్ని భయపెట్టింది.. చివరికి పులిని పట్టుకుని విశాఖపట్నం జూకు తరలించారు.. అక్కడ కోలుకున్న తర్వాత తీసుకెళ్లి అటవీ ప్రాంతంలో వదిలేశారు.తూర్పుగోదావరి జిల్లాను హడలెత్తించిన పెద్దపులికి సంబంధించి అప్డేట్ వచ్చింది. విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూకు తరలించి.. అక్కడ డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అందించారు. అనంతరం మరోసారి పెద్దపులికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉందని తేల్చారు.. పులిని రోడ్డు మార్గంలో తీసుకెళ్లి పాపికొండలు అడవుల్లో వదిలేశారు. రెండు రోజుల క్రితమే ఈ పులిని అడవుల్లో వదిలేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు అటవీశాఖ అధికారులు పులికి రెడియో కాలర్ ఏర్పాటు చేశారు.. దాని ద్వారా పులి కదలికల్ని గుర్తిస్తారు. ఈ పులిని ఈ నెల 6న తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురంలో బంధించిన సంగతి తెలిసిందే.పెద్దపులి వారం పాటూ సంచరించి జనాలు టెన్షన్ పెట్టింది. ఈ పులి మహారాష్ట్ర నుంచి తెలంగాణ ప్రాంతం మీదుగా ఏలూరుజిల్లాకు చేరుకుంది. అక్కడి నుంచి గోదావరిని దాటి తూర్పుగోదావరి జిల్లాలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే తిరగడంతో జనాలు వణికిపోయారు. చివరికి పులి కూర్మాపురంలోని ఓ పాత ఇంట్లోకి చొరబడింది. వెంటనే అటవీశాఖతో పాటూ పుణె నుంచి వచ్చిన టీమ్, రెస్క్యూ టీమ్‌లు అక్కడికి చేరుకున్నాయి. పులికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నించగా.. ఆ పాత ఇంట్లో నుంచి బయటకు వచ్చి వరి పొలాల్లోకి వెళ్లింది. అక్కడి నుంచి వెళ్లి ఓ పశువుల పాకలోకి చేరింది.అటవీశాఖ అధికారులు, పోలీసులు, పుణె నుంచి వచ్చిన టీమ్‌లు ఆ పాకకు సమీపంలోనే ఉన్నారు. పులి కదలికల్ని గమనిస్తూ బయటకు ఎలా వస్తుందో ఓ అంచనాకు వచ్చారు. ముందుగానే అవసరమైన వలలు ఏర్పాటు చేశారు. మత్తు ఇంజెక్షన్ గన్‌తో రెడీగా ఉన్నారు.. ఆ తర్వాత పులి గేదెలపై దాడికి ప్రయత్నించింది. ఆ తర్వాత పులి బయటకు రావడంతో గన్ సాయంతో మత్తు ఇంజెక్షన్‌ను ఇచ్చారు.. పులి కొద్ది దూరంలోనే చెరువు దగ్గర పడిపోయింది. ఆ తర్వాత పులిని బోనులో బంధించి రాజమహేంద్రవరం తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడి నుంచి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ వైద్యం అందించి తాజాగా పాపికొండలు అటవీ ప్రాంతంలో వదిలేశారు.

# సేవ ద్వారా సమాజంలో మంచి గుర్తింపు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 17:
సేవకు ప్రతిరూపం రోటరీ క్లబ్స్ అని, సేవ ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రోటరీ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు. గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం వేటపాలెం రోటరీ క్లబ్‌ను సందర్శించారు. ముందుగా వేటపాలెంలోని చారిత్రక గ్రంథాలయం సారస్వత నికేతనమ్ము రోటరీ గవర్నర్ సందర్శించి మహాత్మా గాంధీ చేతికర్రను, పాతతరం పత్రికలు, తాళపత్ర గ్రంథాలు, పలు పుస్తకాలను పరిశీలించారు. అనంతరం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో జరిగిన సమావేశంలో డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ అంటే సేవ అని, సేవ ద్వారా సంఘంలో మంచి గుర్తింపు గౌరవం లభిస్తుందని అన్నారు. సేవ చేసేందుకు రోటరీ మంచి ప్లాట్ ఫామ్ అని, దాని ద్వారా ఎంతో మందికి, ఎన్నో గ్రామాలకు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అనంతరం రోటరీ ఒకేషన్ అవార్డుల కార్యక్రమంలో వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన డా. అందే మురళి వరప్రసాద్, వడలి రాధాకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, బండ్ల బాపయ్య, పింజల శ్రీనివాసరావు, జరుబుల శ్రావణి, పోకూరు ఆకాష్, యూసుఫ్, సజ్జా పుష్పవల్లి, ఉగ్గిరాల నరసింహారావులను సత్కరించి అవార్డులను అందజేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గుత్తి పరమేశ్వరావుకు సజ్జా పుష్పవల్లి రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఎన్. శ్రీనివాసరావు, వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏవి. సురేష్ బాబు, కార్యదర్శి ఏ. చంద్రశేఖర్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, ఒకేషనల్ అవార్డుల చైర్మన్ బట్ట మోహన్ రావు, సభ్యులు కారంచేటి శివరామకృష్ణ, కొత్త శ్రీనివాసరావు, ప్రత్తి వెంకట సుబ్బారావు, ఊట్ల వెంకటేశ్వర్లు, పింజల ప్రసాదు, ప్రోబస్ క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి : కలెక్టర్ వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 17:
క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని దేశాయిపేట పంచాయతీ నందలి వేటపాలెం రైల్వేస్టేషన్ సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండాజోల్ టాబ్లెట్స్) మంగళవారం పంపిణీ చేశారు. ముందుగా కలెక్టర్ వినోద్ కుమార్‌కు విద్యార్థులు పుష్పాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. పందిళ్ళపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. జయకుమార్ ఆధ్వర్యంలో చేతులను శుభ్రంగా కడుగుకోవడం, డీవార్మింగ్‌పై విద్యార్థుల లఘు ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో నెంబర్ వన్ స్థానంలో నాయకుడిగా నిలవడానికి క్రమశిక్షణతోపాటు పట్టుదల ఉండాలని పునరుద్ఘటించారు. మీ లక్ష్యం గొప్పగా ఉండాలి, అప్పుడే మీరుద్దేశించిన గమ్యానికి చేరుకోగలరన్నారు. పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఏపీలోనే బాపట్ల జిల్లాలోని విద్యార్థులంతా టాప్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. నిరంతరం క్రమశిక్షణతో మెలగడం ద్వారానే క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించారన్నారు. నేను నెంబర్ వన్ లీడర్ గా ఎదగాలనే పట్టుదల జిజ్ఞాస మీలో ఉండాలన్నారు. క్రమశిక్షణతో నిరంతరం సాధన చేయడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని వారిలో స్ఫూర్తి నింపారు. ఒక ఉపాధ్యాయుడు ప్రోత్సాహంతోనే నేను పదో తరగతి చదివేటప్పుడు నేషనల్ టాలెంట్ టెస్ట్ లో ఎంపిక అయ్యానని తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన వెయ్యి మందిలో నేను ఒకనిగా నిలవడం నా జీవితానికి స్ఫూర్తిని నింపిందన్నారు. మా జిల్లా నుంచి నేను ఒక్కడిని మాత్రమే ఎంపికయ్యానని తన విజయాలను మననం చేసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుంటూ ఆరోగ్యంతో ఎదగడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నులిపురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికితీయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. నాయకత్వ లక్షణాలు అలవడేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఒక జిల్లా అధికారి బాగుంటే ఆ శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పనితీరు అంతా బాగుంటుందన్నారు. అలాగే ఒక పాఠశాల ప్రిన్సిపాల్ లేదా ప్రధానోపాధ్యాయుడు బాగుంటే ఆ పాఠశాలంతా బాగుంటుంది. ఆ పాఠశాలలోని విద్యార్థులంతా మంచిగా చదువుతారు. నాయకత్వం లక్షణాలు అలవాడేలా నిరంతరం శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. విజయమ్మ మాట్లాడుతూ బాల బాలికల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం నులిపురుగుల మాత్రలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఏడాది నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ మాత్రలను జిల్లావ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు. నులిపురుగుల మాత్రలు వేసుకున్న చిన్నారులు రెండ రోజులు బహిరంగ మలవిసర్జన చేయరాదని సూచించారు. నులి పురుగులు పొట్టలో ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి, రక్తహీనతకు గురవుతారని వివరించారు. ఆరు నెలలకు ఒకసారి మాత్రలు వేసుకోవాలన్నారు. పిల్లలు నీరసంగా ఉంటే నులిపురుగుల మాత్రలు వేయాలని సూచించారు. చిన్నారులు తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు అధికంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డిఓ టి. చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ నాగలక్ష్మి, రాజ్ కిరణ్, మలేరియా నివారణ జిల్లా అధికారి సోమ్లా నాయక్, పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జయకుమార్, ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, సీడీపీవో టి.ఝాన్సీ, పాఠశాల ప్రిన్సిపాల్ నహీదా, పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ, వీఆర్వో కృష్ణవేణి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అడవిలో లేగ దూడపై పులి దాడి.. ఫారెస్ట్ అధికారులకు దారి చూపిన తల్లి ఆవు..

## ఆసిఫాబాద్ జిల్లాలో హృదయ విదారక ఘటన

హైదరాబాద్: కొమురం భీం ఆసిఫాబాద్ ల్లా ఇటిక్యాలపహాడ్‌లో హృదయ విదారక ఘటన జరిగింది. పులి దాడిలో మరణించిన తన దూడ కళేబరం వద్దకు ఓ ఆవు అటవీ అధికారులను తీసుకెళ్లింది. ఆదివారం నాడు ఆవు తన బిడ్డతో కలిసి మేత కోసం సమీపంలోని అడవిలోకి వెళ్లింది. అయితే మాటు వేసిన పులి దూడను హతమార్చగా.. ఆవు మాత్రమే ఇంటికి వెళ్లింది. ఆవేదనలో ఉన్న ఆవును సోమవారం యజమాని విడిచిపెట్టాడు. ఆవు కిలోమీటరు దూరం వెళ్లి బిడ్డ జాడ చూపింది.ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించిది ఏదీ లేదు. బిడ్డకు ఏమైనా అయితే ఏ తల్లీ తట్టుకోలేదు. మనుషులకే కాదు.. కన్న మమకారం మూగజీవాలకు ఉంటుంది. అవి కూడా తమ బిడ్డల్ని అమితంగా ప్రేమిస్తుంటాయి. తాజాగా.. ఓ మూగజీవి పేగు బంధం గొప్పతనాన్ని చాటి చెప్పింది. బిడ్డను కోల్పోయిన ఆవేదనలోనూ అధికారులకు అడవిలో మార్గం చూపించి అందర్ని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం ఇటిక్యాలపహాడ్ ఫారెస్టు ఏరియాలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన భీంరావుకు చెందిన ఆవు, దూడతో సహా.. రెండ్రోజుల క్రితం అడవిలోకి మేతకు వెళ్లింది. సాయంత్రం తల్లి ఆవు ఒంటరిగా దూడ లేకుండా బాధతో ఇంటికి చేరింది. దూడ కోసం తల్లి ఆవు కన్నీరు కారుస్తున్న విధానాన్ని చూసి భీంరావు మనసు చలించింది. దూడకు ఆపద తలెత్తిందని గ్రహించిన ఆయన.. వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. మరుసటి రోజు ఉదయం ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు భీంరావు ఇంటికి వచ్చారు.సమీపంలోని అటవీ ప్రాంతంలో దూడ కోసం వెతకగా ఎక్కడా ఆచూకీ దొరకలేదు. దూడ కోసం తల్లడిల్లుతున్న ఆవును యజమాని విడిచిపెట్టగా.. ఆవు అడవిలోకి పరుగు తీసింది. ఫారెస్ట్ అధికారులు, యజమాని ఆవును అనుసరించారు. సుమారు కిలోమీటరు దూరం వెళ్లాక ఆవు ఓ చోట ఆగిపోగా.. దానికి సమీపంలోనే దూడ కళేబరాన్ని ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. పులి దాడిలోనే ఆవు దూడ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న అటవీ సిబ్బంది.. త్వరలోనే పరిహారం చెల్లిస్తామని రైతుకు హామీ ఇచ్చారు. బిడ్డను కోల్పోయి తన ఆవు పడుతున్న వేదనను చూడలేక.. రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా ఏడ్చింది. అడవిలో మేతకు వెళ్లిన ఆవు.. పులి దాడిలో బిడ్డను కోల్పోవడం.. తిరిగి తనే అటవీ సిబ్బందికి దారి



చూపించడం చూసి.. స్థానికులు సైతం కంటతడి పెట్టారు.

**కామారెడ్డిలో చిరుత కలకలం..**

ఇక కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో చిరుత పులి సంచారం స్థానికంగా కలకలం రేపింది. చిరుతతో పాటు రెండు పులి పిల్లలను గ్రామస్థులు గుర్తించారు. వెంటనే పోలీసులు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న అటవీ సిబ్బంది.. చిరుత పాదముద్రలు గుర్తించి దాని సంచారాన్ని ధృవీకరించారు. డ్రోన్ కెమెరాలతో దాని జాడను కనుక్కనే ప్రయత్నం మట్నదలుపెట్టారు. చిరుత సంచారంతో బస్వాపూర్ గ్రామ శివారు ప్రాంతాల ప్రజలు భయంతో వణికుపోతున్నారు. త్వరగా బంధించాలని కోరుతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఏపీ రెవెన్యూ శాఖలో ఉద్యోగుల పోస్టు పేరు మారింది.. ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి :ఏపీ ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయాల్లోని ఉద్యోగుల పేరును మారుస్తూ నిర్ణయం తీసుకుంది. జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ల హోదా మారిపోయింది. వారి పేరును జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మార్చారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా.. రెవెన్యూశాఖ కోరడంతోనే ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జీవో నంబర్ 8లో అవసరమైన సవరణ చేశారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల పరిమితులకు సంబంధించి మార్పులు చేసింది. రెవెన్యూ శాఖలోని తహసీల్దార్ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగుల పోస్ట్ పేరును మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టుల్లో ఉన్నవారి పేరును.. జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మార్చారు. ఇప్పటికే జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగుల్ని ఇకపై జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పరిగణిస్తారు.తాజా నిర్ణయంతో జాబ్ ప్రొఫైల్, ఉద్యోగానికి సంబంధించి వివరణలు మారాయి. ఇకపై జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్.. జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. రెవెన్యూశాఖలో పని భారాన్ని సరళతరం అవుతుంది. అలాగే ఉద్యోగుల భాద్యతలపై మరింత స్పష్టత వస్తుంది. రెవెన్యూ శాఖలో పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది అంటున్నారు.గతేడాది డిసెంబరు 10న వీరి హోదాను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మార్చాలని రెవెన్యూ శాఖ ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపించిన సంగతి తెలిసిందే. రెవెన్యూశాఖ కోరడంతో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్‌ను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (జేవోఏ)గా మార్చేశారు. ఈ మేరకు జీవో 8లో సవరణ చేయగా.. ఉద్యోగుల హోదా మార్పుపై రెవెన్యూ శాఖ నుంచి ఉత్తర్వులు త్వరలోనే జారీ చేయనున్నారు.

## అంబటి రాంబాబుకు రిలీఫ్.. కోర్టు కీలక ఆదేశాలు



అమరావతి :మాజీ మంత్రి అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు ఊరట కలిగించింది. జైల్లో తనకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటూ అంబటి రాంబాబు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు.. అంబటి రాంబాబుకు రూల్స్ ప్రకారం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని రాజమండ్రి జైలు అధికారులను ఆదేశించింది. అంబటి రాంబాబును ప్రత్యేక రిమాండ్ ఖైదీగా పరిగణించాలని జైలు అధికారులకు సూచించింది. మరోవైపు అంబటి బెయిల్ పిటిషన్ మీద కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఊరట లభించింది. అంబటికి ఊరట కలిగించేలా గుంటూరు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంబటి రాంబాబు కు రూల్స్ ప్రకారం జైల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని గుంటూరు కోర్టు జైలు అధికారులను ఆదేశించింది. రాజమండ్రి కేంద్ర కారాగారంలో తనకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అంబటి రాంబాబు పిటిషన్ దాఖలు చేశారు.తనకు ఇంటి భోజనంతో పాటుగా మంచం, బెడ్డు, దోమతెర, దిండు, కూలర్, మందులు, ప్రత్యేక రూమ్ ఏర్పాటుచేసేలా అధికారులను ఆదేశించాలంటూ అంబటి రాంబాబు గుంటూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారించిన గుంటూరు కోర్టు.. అంబటి రాంబాబును ప్రత్యేక రిమాండ్ ఖైదీగా పరిగణించాలని.. మాజీ మంత్రి కావున చట్టప్రకారం అంబటికి కల్పించాల్సిన ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జైలు అధికారులను ఆదేశించింది.మరోవైపు ప్రత్యేక సదుపాయాలు కోరుతూ అంబటి రాంబాబు దాఖలు చేసిన పిటిషన్‌తో పాటుగా.. అంబటి బెయిల్ పిటిషన్, పోలీసుల కస్టడీ పిటిషన్ మీద కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ల విచారణ సందర్భంగా రెండు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో అంబటికి ఇప్పటికే బెయిల్ వచ్చింది. ఆ తర్వాత పట్టాభిపురంలో పోలీసులపై దురుసుగా ప్రవర్తించారనే కేసులో పీటీ వారెంట్ జారీ చేసిన పోలీసులు.. కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులోనూ అంబటి రాంబాబుకు బెయిల్ వచ్చింది.అయితే 2023లో సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా వ్యవహారంలో అంబటి రాంబాబుపై మరో కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన కోర్టు అంబటి రాంబాబుకు రిమాండ్ విధించింది. దీంతో రాజమండ్రి జైలులో అంబటి రాంబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ అంబటి రాంబాబు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అటు కస్టడీకి ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ల మీద రెండు పక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది.

## శివుడికి అలాంటి ప్రసాదం పెడతారా..? హేయమైన చర్య సీపీ సజ్జనార్ ఫైర్



హైదరాబాద్: మహాశివరాత్రి పర్వదినం రోజున శివుడికి ప్రసాదంగా గంజాయిని పెట్టిన యువకులపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ముక్తికి సోపానం అయిన శివుడికి ప్రసాదం పేరుతో మత్తు పదార్థాలను పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రీల్స్, వ్యూస్ కోసం ఇలా తెగించటంపై మండిపడుతూ.. చట్ట ప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాయి. ప్రత్యేకంగా పోలీస్ టీంలను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాయి. అయినా చాప కింద నీరులా మత్తు పదార్థాలు సరఫరా, వినియోగం జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా యువత ఎక్కువగా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకుంటున్నారు. తాజాగా కొందరు యువకులు శివరాత్రి రోజు గంజాయితో వికృత చేష్టలకు పాల్పడ్డారు. శివయ్యకు గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ ఇన్‌స్టాల్ రీల్ పోస్టు చేశారు. అందరూ కొబ్బరికాయలు కొడితే శివుడికి ఫేవరెట్ ఉండాలని కొత్త ప్రసాదం పెడుతున్నామంటూ గంజాయిని చూపించారు.ఘటన ఎక్కడ జరిగిందో తెలియదు కానీ.. ఈ వీడియోను ట్విట్టర్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన హైదరాబాద్ సీపీ సజ్జనార్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. దైవ ప్రసాదం పేరుతో మత్తు పదార్థాలను ప్రదర్శించడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. అది వికృతమైన ఉన్మాదమని... ఫేమస్ కోసం ఇలా తెగిచటం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.'దేవుడి ముందు మాదకద్రవ్యాలను చూపిస్తూ రీల్సా? ఫేమస్ అవ్వడం కోసం ఎంతకైనా తెగిస్తారా? మహాశివరాత్రి భక్తికి నిదర్శనం.. ముక్తికి సోపానం. పరమ పవిత్రమైన ఈ పర్వదినాన, దైవ ప్రసాదం పేరుతో మత్తు పదార్థాలను ప్రదర్శించడం అత్యంత హేయమైన చర్య. అది వికృతమైన ఉన్మాదం! మేమేదో సాహసం చేశామని అనుకుంటున్నారా !? అస్సలు కాదు.. ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం ! ఒక్కసారి చీణూా చట్టం ప్రయోగిస్తే.. జీవితాంతం పశ్చాత్తాపపడాల్సి వస్తుంది. లైకుల కోసం – లోకాన్నే మరిచి.. వ్యూస్ కోసం – విలువలనే వదిలి.. రీల్స్ కోసం – రోడ్డున పడి.. మత్తులో మునిగి – జీవితాలను నాశనం చేసుకుంటారా!? చెప్పండి.క్షణికానందం ఇచ్చే లైకులు, వ్యూస్ కోసం మీ బంగారు భవిష్యత్తును బలిపెట్టకండి. ఇటువంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించం. బాధ్యు లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాను మీ సృజనాత్మకతకు వేదికగా మార్చుకోండి.. వ్యసనాలకు వాకిలిగా కాదు.' అని సజ్జనార్ హెచ్చరించారు.

## ఏపీలో డ్వాక్రా మహిళలకు గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి రూ.లక్ష ఇస్తారు, కొత్తగా రెండు పథకాలు



అమరావతి : ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళ కోసం మరో రెండు కొత్త పథకాలను అమలు చేయడానికి సిద్ధమైంది. మార్చి 8న మహిళా దినోత్సం సందర్భంగా ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఈ పథకాల కింద డ్వాక్రా మహిళలకు రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రుణం ఇస్తారు.. వడ్డీ పావలా మాత్రమే. అంతేకాదు యానిమేటర్లకు ఉచితంగా మొబైల్స్ కూడా అందించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు తీపికబురు చెప్పింది. మార్చి 8న మహిళా దినోత్సవం, సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ ) ఏర్పాటై 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. సందర్భంగా వరాలు ప్రకటించనున్నారు.. వాటిలో రెండు పథకాలు ఉన్నాయి. డ్వాక్రా సంఘాల్లో మహిళల కుటుంబాలకు అండగా.. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మి పథకాలను అమలు చేయనున్నారు. ఈ పథకాలను డ్వాక్రా మహిళల కుటుంబాల్లో చదువుకు, వివాహాలకు చేయూతనిచ్చేలా రూపొందించారు. ఈ రెండు పథకాలలో భాగంగా స్త్రీనిధి బ్యాంకు ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణం ఇస్తారు.ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మి పథకాలకు డ్వాక్రా సంఘంలో నమోదై.. కనీసం ఆరు నెలలు, అంతకంటే ఎక్కువ కాలం ఉన్న సభ్యులకు అర్హులు. డ్వాక్రా మహిళల బయోమెట్రిక్ ఆధారంగా పథకాలు అమలు చేయనున్నారు. ఇప్పటికే డ్వాక్రా మహిళలు కొందరు స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీలో రుణాలను తీసుకున్నారు. వీటిని సక్రమంగా చెల్లించే చేయూత ఇవ్వనున్నారు. డ్వాక్రా మహిళలకు ఈ రెండు పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు. మార్చి 3 నుంచి పథకాలను అమలు చేస్తారు. గతేడాది ఈ పథకాలను అమలు చేయాలని భావించినా.. కొన్ని మార్పుల కారణంగా వాయిదా వేశారు. మహిళా దినోత్సవం రోజున అయితే బావుంటుందని.. ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు.ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకంలో భాగంగా..డ్వాక్రా మహిళలు వారి పిల్లలకు చెల్లించాల్సిన స్కూల్, కాలేజీ ఫీజు కోసం డబ్బులు తీసుకోవచ్చు. ఇద్దరు పిల్లల చదవు కోసం రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. ఈ రుణాన్ని కేవలం పావలా వడ్డీకి ఇస్తారు. ఇలా తీసుకున్న రుణాన్ని 48 వాయిదాల్లో చెల్లిస్తే సరిపోతుంది. ఈ రుణం తీసుకునేందుకు డ్వాక్రా మహిళలు వారి పిల్లల అడ్మిషన్ లెటర్‌తో పాటుగా, ఫీజు చెల్లించే విధానం, విద్యా సంస్థ వివరాలు, ఇతర రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. డ్వాక్రా మహిళలు దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తారు.ఎన్టీఆర్ కల్యాణ లక్ష్మి పథకం కింద.. డ్వాక్రా మహిళల కుటుంబాల్లో కుమార్తెల వివాహం కోసం రుణం తీసుకోవచ్చు. రూ.10వేలు నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకునే అవకాశం ఉంది.. పావలా వడ్డీ మాత్రమే. ఈ రుణాన్ని 48 వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. లగ్నపత్రికతో పాటుగా వివాహానికి సంబంధించి పత్రం, పెళ్లి ఖర్చు అంచనాలను సమర్పిస్తే సరిపోతుంది. ఆ తర్వాత బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తారు. ఈ రెండు పథకాలు డ్వాక్రా మహిళల కోసం అమలు చేస్తున్నారు.ఈ రెండు పథకాల అమలుకు ఏడాదికి రూ.2వేల కోట్లు (ఒక్కో పథకానికి రూ.వెయ్యి కోట్లు) వ్యయం అవుతోంది. అయితే ఈ పథాలకు సంబంధించి పావలా వడ్డీ ద్వారా వచ్చే ఆదయాంలో 50శాతం తిరిగి డ్వాక్రా మహిళా సంఘాల బలోపేతానికి ఉపయోగిస్తారు. మిగిలిన 50శాతం స్త్రీనిధిలో ఉద్యోగులకు వినియోగిస్తారు. అయితే ఈ పథకంలో రుణం తీసుకున్న లబ్ధిదారు ప్రమాదంలో చనిపోతే ఆ రుణాన్ని మాఫీ చేస్తారు. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా యానిమేటర్కు ప్రభుత్వం ఉచితంగా మొబైల్స్ అందించనుంది. మొత్తం 27,500 మంది యానిమేటర్లు, 5 వేల మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు రూ.15వేల విలువ చేసే మొబైల్ ఇస్తారు. 600 మంది ఏపీఎంలకు ల్యాప్‌టాప్‌లు కూడా ఇవ్వనున్నారు.

## ఏపీ ప్రజలకు తక్కువ ధరకే కారు, ఆటో, కారు రైడ్స్ బుక్ చేసుకోవచ్చు.. ప్రభుత్వం మరో కొత్త యాప్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తక్కువ ధరకే ట్యాక్సీ సేవలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసిందినగరాల్లో సురక్షిత రవాణాకు 'ఆంధ్రా యాత్రి' పేరుతో కొత్త యాప్ తీసుకురాబోతోంది. పీపీపీ విధానంలో ఏర్పాటుకు రవాణా శాఖ కసరత్తు చేస్తోంది.ప్రైవేటు యాప్‌లకు పోటీగా అందుబాటులోకి తీసుకురానున్నారు. అటు డ్రైవర్లకు, ఇటు ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం ఈ ఆంధ్రా యాత్రి యాప్‌ను తెస్తోంది.దేశవ్యాప్తంగా ఆటో, క్యాబ్, ట్యాక్సీలలో రైడ్స్ బుక్ చేసుకోవడానికి ప్రైవేట్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. కారు, ఆటో, బైక్‌ల ద్వారా రైడ్స్ బుక్ చేసుకోవచ్చు. అయితే ఏపీ ప్రభుత్వం మాత్రం విభిన్నంగా ఆలోచించింది.. ' ఆంధ్రా యాత్రి ' పేరిట యాప్‌ను తీసుకొస్తోంది. ఈ యాప్‌ను పీపీపీ విధానం కింద నిర్వహించనున్నారు. ఈ యాప్ నిర్వహణ సహా ఇతర అంశాల కోసం కాంట్రాక్టర్‌ను ఎంపిక చేస్తారు. ఈ యాప్ ద్వారా రైడ్స్ కావాలంటే కారు, ఆటో, బైక్‌లున్న వాళ్లు అతి తక్కువ రుసుము చెల్లిస్తే సరిపోతుంది. కారుకు రూ.11, ఆటోకు రూ.5, బైక్‌కు రూ.3 చొప్పున ఒక్కో ట్రిప్‌కు వసూలు చేయాలని భావిస్తున్నారు. వాహనాన్ని బట్టి రోజు మొత్తానికి అయితే రూ.30 నుంచి 50 వరకు చెల్లిస్తే చాలు ఎన్ని రైడ్స్ అయినా పొందొచ్చు.ప్రైవేట్ యాప్‌లు ప్రతి రైడ్‌కు 20శాతం వరకు కమిషన్ వసూలు చేస్తున్నాయి. కానీ ఆంధ్రా యాత్రి యాప్‌లో మాత్రం చాలా తక్కువ రుసుము ఉంటుంది. అటు ప్రయాణికులు కూడా తక్కువ ధరకే రైడ్స్ బుక్ చేసుకోవచ్చు. ప్రభుత్వం ఈ రుసుములో 10శాతం యాప్ నిర్వహణకు సంబంధించి కాంట్రాక్టర్‌కు చెల్లిస్తుంది. రవాణాశాఖ ఈ యాప్ బ్రాండింగ్ సహా ప్రచారం కోసం రుసుమును ఉపయోగిస్తారు. ఈ యాప్ నిర్వహణ కోసం కాంట్రాక్ట్ సంస్థల నుంచి బిడ్లు కూడా ఆహ్వానించనున్నారు. ఎవరు తక్కువకు రుసుము తీసుకుని.. యాప్ నిర్వహించేందుకు కోట్ చేసేవారికి టెండర్ ఇస్తారు. ఈ యాప్‌కు రవాణాశాఖతో పాటుగా ఆర్టీసీ, టూరిజం, పోలీస్, ఆర్టీజీఎస్, కార్మిక శాఖను కూడా లింక్ చేస్తారు. ఈ యాప్ ద్వారా రైడ్ బుక్ చేసుకునేవారు సేఫ్‌గా ప్రయాణం చేయొచ్చు.. రియల్ టైమ్ ట్రాంకింగ్ కూడా ఉంటుంది.ముందుగా ఈ యాప్‌ను విజయవాడతో పాటుగా తిరుపతిలో అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఆ తర్వాత మిగిలిన చోట్ల కూడా తీసుకొస్తారు. ఈ యాప్ కోసం కసరత్తు చేస్తున్నారు.. ఈ మేరకు అవసరమైన నియమ నిబంధనలు ఫైనల్ చేసిన తర్వాత టెండర్లు పిలవనున్నారు. కేంద్రం కూడా భారత్ యాత్రి పేరుతో కొన్ని రాష్ట్రాల్లో యాప్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో ఆంధ్రా యాత్రి యాప్‌ని కూడా విలీనం చేసే అవకాశం ఉంది అంటున్నారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం ఆంధ్రా యాత్రి యాప్‌తో ప్రజలు ఆటో, కారు, బైక్‌ల రైడ్స్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించబోతోంది. ఏపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కోసం 'ఆంధ్రా ట్యాక్సీ' యాప్‌ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆంధ్రా యాత్రి యాప్ కూడా రాబోతోంది.

## మదనపల్లెలో దారుణం.. బాలికను చంపి డ్రమ్ములో కుక్కేశాడు, ఇంటి పక్కనే ఉంటూ!



అమరావతి :అన్నమయ్య జిల్లా మదనపల్లెలో విషాదం జరిగింది. సోమవారం కనిపించకుండా పోయిన బాలిక మృతదేహం కనిపించింది. ఆ ఇంటికి సమీపంలోని ఓ వ్యక్తి ఇంట్లోని డ్రమ్ములో బాలిక డెడ్‌బాడీని గుర్తించారు. కులవర్ధన్ అనే వ్యక్తి బాలికను చంపినట్లు గుర్తించారు. వెంటనే అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. బాలిక మరణంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో ఉన్నారు.అన్నమయ్య జిల్లాలో దారుణం జరిగింది. మదనపల్లెలో ఏడేళ్ల బాలిక మిస్సింగ్ మిస్టరీ విషాదాంతమైంది. కులవర్ధన్ అనే వ్యక్తి ఇంట్లో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. పాప ఇంటికి సమీపంలోనే అతడి ఇల్లు కూడా ఉంది. పాపం బాలికపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. మదనపల్లె వన్‌టౌన్ పోలీసులు నిందితుడు కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే నిందితుడు కులవర్ధన్ గతంలో కూడా స్థానిక మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి.మదనపల్లిలో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు.. వారికి ఏడేళ్ల కుమార్తె ఉంది. సోమవారం సాయంత్రం బాలిక కనిపించకుండా పోయింది. తల్లిద్రండులు బాలిక కోసం గాలించారు.. ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు గాలించినా చిన్నారి ఆచూకీ దొరకలేదు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పాపను ఇంటికి దగ్గరలోనే నివాసం ఉంటున్న కులవర్ధన్ దారుణంగా చంపి డ్రమ్ములో కుక్కినట్లు గుర్తించారు. కుమార్తె చనిపోయిందని తెలిసి తల్లిదండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు. పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాప మరణంతో స్థానికంగా విషాద చాయలు అలముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.మదనపల్లెలో బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. రెండేళ్ల బాలుడు వీధిలో ఆడుకుంటున్న సమయంలో కుక్కలు మీదపడ్డాయి.. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె కొత్తవారిపల్లె పంచాయతి పాళ్యం కొండలో సురేష్ దంపతులు నివాసం ఉంటున్నాడు. వారి కుమారుడు యశ్విన్‌కు రెండేళ్లు.. ఇంటికి దగ్గరలో వీధిలో ఆడుకుంటున్నాడు. అయితే అదే వీధిలో నివాసం ఉండే చంద్ర కుక్కల్ని పెంచుకుంటున్నాడు.. అవి ఒక్కసారిగా బాలుడిపై దాడి చేశాయి. బాలుడి కేకలు విన్న తల్లిదండ్రులు బయటకు వెళ్లి కుక్కల్ని తరిమేశారు. బాలుడు తీవ్రంగా గాయపడగా వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాలుడికి ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు తెలిపారు. ఈ ఘటనపై బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు.. వారికి 'డబుల్' ఆనందం..



హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా.. సోమవారం కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక పూర్తియింది. మట్నత్తం 7 నగరపాలికల్లో, 105 మున్సిపాలటీల్లో ఎన్నిక పూర్తి కాగా.. మరో 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. కాగా, కొన్ని చోట్ల దంపతులు పదవులు దక్కించుకున్నారు. దీంతో వారికి ఆనందం డబుల్ అయింది.తెలంగాణలో మున్సిపల్ ఎన్నిక ప్రక్రియ దాదాపు పూర్తయింది. సోమవారం 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 105 మున్సిపాలిటీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరిగింది. మరో 11 మున్సిపాలిటీల్లో సరైన కోరం లేకపోటవం, ఇతర కారణాల వల్ల ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మట్నత్తం 7 కార్పొరేషన్లలో 7 పీఠాలు దక్కించుకుంది. కొత్తగూడెం కార్పొరేషన్‌ను సీపీఐతో పంచుకోగా.. కరీంనగర్ స్థానాన్ని బీజేపీ ఖాతాలో వేసుకుంది. ఇక ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ 84 చోట్ల పీఠాలు దక్కించుకుంది. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది. ఒక స్థానంలో బీజేపీ విజయం సాధించింది.ఇక ఈ ఎన్నికలు పలు కుటుంబాల్లో డబుల్ ఆనందాన్ని నింపాయి. పలు చోట్ల దంపతులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు దక్కించుకున్నారు. నిర్మల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌గా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అప్పాల కావ్య, గణేశ్‌చక్రవర్తి దంపతులు ఎన్నికయ్యారు. 2014- 19 వరకు అప్పాల గణేశ్‌చక్రవర్తి నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం మహిళా రిజర్వ్ కావటంతో ఆయన భార్య కావ్య రాజకీయ అరంగేట్రం చేశారు. కౌన్సిలర్‌గా ఎన్నికైన తొలిసారే ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పాల గణేష్ తాత అప్పాల నర్సయ్య (1981-83), చిన్నమ్మ అప్పాల అనురాధ (2006- 10) కూడా నిర్మల్ ఛైర్‌పర్సన్‌లుగా పని చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దంపతులు మున్సిపల్ పీఠం దక్కించుకున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన జూపల్లి శశికళ, ఆమె భర్త జూపల్లి రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శశికళ 6వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించగా.. రమేష్ బాబు 13వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. సోమవారం ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక పూర్తి కాగా.. దంపతులు పదవులు దక్కించుకున్నారు. కాగా, రమేష్ బాబు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ముఖ్య అనుచరుడిగా తెలిసింది.

# ఫిబ్రవరిలోనే దడ పుట్టిస్తున్న భానుడు..



హైదరాబాద్:తెలంగాణలో భానుడి భగభగలు మట్నదలయ్యాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మట్నన్నటి వరకు చలి గాలుల ప్రభావం ఉండగా.. ప్రస్తుతం 33-34.3 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణ వాతావరణంలో విభిన్న మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మట్నన్నటి వరకు చలి గాలులు, ఎండ తీవ్రత తక్కువగా ఉండగా.. ప్రస్తుతం భానుడి భగభగలు మట్నదలయ్యాయి. ఉదయం కాస్త చలిగా అనిపించినా.. మధ్యాహ్నం వేళల్లో ఎండలు, రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా మార్చి వారం నుంచి ఎండల తీవ్రత పెరుగుతుంది. కానీ ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచి భానుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటల నుంచి సూర్యుడు సుర్రుముంటున్నాడు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది.రాష్ట్రంలో గత ఐదు రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సోమవారం (ఫిబ్రవరి 16) తెలంగాణ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో 33-34.3 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో సాధారణం కన్నా ఒక డిగ్రీ ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఉక్కపోత ప్రారంభం కావటంతో ప్రజలు కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు.మరోవైపు శ్రీలంక ప్రాంతంలో సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దాని ప్రభావంతో ఈ నెల 18న లేదా ఆ తర్వాత రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. 2025-26 సీజన్‌లో వర్షాకాలం, చలికాలాలు తెలంగాణపై అధిక ప్రభావం చూపాయని ఈసారి ఎండల తీవ్రత కూడా ఎక్కువగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 1-1.5 డిగ్రీల వరకు అధికంగా నమోదు కావొచ్చునని చెబుతున్నారు.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపత్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటకు రావొద్దని.. ఒకవేళ బయటకు వెళితే తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని అంటున్నారు. తగిన ద్రవాలు, ఆహారం తీసుకోవాలని శరీరం డీహైడ్రెట్ కాకుండా కాపాడుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.


# మేయర్, డిప్యూటీ మేయర్ జీతమెంతో తెలుసా..? కౌన్సిలర్లకు అందే జీతభత్యాలు ఇవే..




హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా.. మేయర్, డిప్యూటీ మేయర్ జీతాల విషయంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు కూడా ప్రభుత్వం జీతాలు చెల్లిస్తుంది. అయితే అవి ఎంత అనేది చాలా మందికి తెలియదు. ఈ కథనంలో వారి జీతభత్యాలతో పాటు, విధులను కూడా తెలుసుకుందాం.తెలంగాణలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కొత్త పాలక వర్గాలు కొలువుదీరాయి. 7 కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరగ్గా.. 105 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్లు, వైస్‌ఛైర్మన్ల ఎన్నిక సోమవారం జరిగింది. మరో 11 చోట్ల ఎన్నిక వాయిదా పడింది. ఈ విషయం అటుంచితే ఈ ఎన్నిక కోసం అభ్యర్థులు భారీగా ఖర్చు చేశారు. కొన్ని చోట్ల అయితే ఓటుకు రూ.70 వేలు, బంగారం, వెండిని కూడా బహుమతులుగా ఇచ్చినట్లు తెలిసింది. మరి ఇంత ఖర్చు పెడితే వారికి జీతభత్యాలుంటాయా..? ప్రభుత్వం నుంచి వారికి అందే సౌకర్యాలేంటి..? వారి విధులేంటో తెలుసుకుందాం.కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్‌ఛైర్మన్లకు గౌరవ మర్యాదలతోపాటు అధికారాలు, బాధ్యతలున్నాయి. రాష్ట్రపతి, ప్రధాని ఇతర ప్రముఖుల పర్యటనలు, కార్యక్రమాల సందర్భంగా నగర, పట్టణ ప్రథమ పౌరులుగా వారికి ప్రొటోకాల్‌లో మొదటి స్థానం ఉంటుంది. దాంతో పాటు నగరపాలికల్లో మేయర్‌కు జీతాలు, వెహికల్ భత్యాలుంటాయి. సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోవచ్చు. మేయరుకు నెలకు రూ.65 వేల జీతం ఉంటుంది. డిప్యూటీ మేయర్‌కు 32,500, కార్పొరేటర్‌కు రూ.7,800 ప్రతి నెలా జీతంగా వస్తుంది.పురపాలక ఛైర్‌పర్సన్లకు కూడా వేతనాలున్నాయి. జనాభా 50 వేల దాటిన మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్లకు రూ.19,500 ప్రతి నెలా జీతంగా అందుతుంది. డిప్యూటీ ఛైర్‌పర్సన్లకు రూ.9,750 చొప్పున, కౌన్సిలర్లకు రూ.4,550 చొప్పున జీతాలుంటాయి. జనాభా 50 వేల కంటే తక్కువ గల మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్లకు రూ.15,600 ప్రతి నెలా జీతంగా అందుతుంది. డిప్యూటీ ఛైర్‌పర్సన్లకు రూ.6,500, కౌన్సిలర్లకు రూ.3,250 చొప్పున జీతాలు చెల్లిస్తారు.నగరపాలికలు, మున్సిపాలిటీల్లోని పాలకవర్గం పారిశుద్ధ్య పర్యవేక్షణ, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, వీధిదీపాల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం, మొక్కలు నాటడం, తాగునీటిని సరఫరా చేయడం, పన్ను వసూలు, రుణాల చెల్లింపు వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. పాలకవర్గ సమావేశాలకు మేయర్, ఛైర్మన్ అధ్యక్షత వహించాలి. నెలకు కనీసం ఒకసారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. మేయర్, ఛైర్‌పర్సన్లు లేని సమయంలో డిప్యూటీ మేయర్, వైస్‌ఛైర్‌పర్సన్ల అధ్యక్షతన పాలకవర్గ సమావేశాలు జరుగుతాయి.

# వాహనదారులకు గుడ్‌న్యూస్.. నగర వీధుల్లో స్మార్ట్ పార్కింగ్, ఈ ప్రాంతాల్లోనే..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని వాహనదారులకు తీపి కబురు. వాహనాల పార్కింగ్ సమస్యలు తీరిపోనున్నాయి. రోడ్లపై ఎటువంటి టెన్షన్ లేకుండా వాహనాలు పార్క్ చేసుకోవచ్చు. అందుకోసం జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా స్మార్ట్ పార్కింగ్ ఆన్ స్ట్రీట్స్ ప్రాజెక్టును తీసుకొచ్చింది. ప్రస్తుతానికి ఖైరతాబాద్ జోన్‌లో ఈ ప్రాజెక్టును అమలు చేస్తుండగా.. త్వరలోనే నగర వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు.హైదరాబాద్ వాహనదారులకు అతిపెద్ద సమస్య పార్కింగ్. ఎక్కడికైనా వాహనంలో వెళ్లాలంటే పార్కింగ్ సమస్యగా మారింది. ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఏర్పాటు ఉన్నా.. పబ్లిక్ ప్రాంతాల్లో వెలితే మాత్రం పార్కింగ్ స్థలం దొరకదు. రోడ్డు పక్కనే కారు, బైకు వంటివి ఆపితే.. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తుంటారు. కొన్నిసార్లు టోనింగ్ వెహికల్స్ ద్వారా వాహనాలు తీసుకెళ్లిపోతుంటారు. ఇక నుంచి ఆ సమస్య ఉండదు. నగరవాసులు ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్యకు 'స్మార్ట్ పార్కింగ్ ఆన్ స్ట్రీట్స్' ప్రాజెక్టుతో జీహెచ్ఎంసీ చెక్ పెట్టనుంది.మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్‌లో ప్రత్యేక లింకును అందుబాటులోకి తీసుకొచ్చి.. దాని ద్వారా వాహనాదారులకు స్ట్రీట్ పార్కింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ఖైరతాబాద్ జోన్ పరిధిలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు జోనల్ కమిషనర్ ఆసక్తి గల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించారు. అనంతరం టెండరు ప్రక్రియ విజయవంతంగా చేపట్టగా.. రెండు సంస్థలు ఈ పార్కింగ్ టెండర్లు దక్కించుకున్నాయి.జీహెచ్ఎంసీ అధికారులు టెండర్లు దక్కించుకున్న ఆయా సంస్థలకు ఏడు చొప్పున మొత్తం 14 ప్రాంతాలను అప్పగించింది. అక్కడ లేన్ మార్కింగ్‌తో వాహనాల పార్కింగ్ స్లాట్లను అందుబాటులోకి తెస్తారు. ఖాళీ స్లాట్లను గుర్తించేందుకు పార్కింగ్ స్థలానికి ఎదురుగా సెన్సర్లను ఏర్పాటు చేస్తారు. అక్కడ వాహనం ఉందా, లేదా అనే సమాచారాన్ని సెన్సర్లు ఎప్పటికప్పుడు రికార్డు చేస్తుంటాయి. ఆ వివరాలు మైజీహెచ్ఎంసీ యాప్‌లో నిరంతరం అప్‌డేట్ అవుతాయి. వాహనదారులు మొబైల్‌యాప్ ద్వారా.. చుట్టూ 500 మీటర్ల లోపు అందుబాటులో ఉండే పార్కింగ్ స్లాట్లను ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ పార్కింగ్ స్లాట్లను నిర్ణీత రుసుం చెల్లించి.. బుక్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే.. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ కేంద్రాలనూ కూడా ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం జృతి సొల్యూషన్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ది పార్క్ హోటల్, నెక్లస్‌రోడ్డు రైల్వే స్టేషన్ వద్ద,



సోమాజిగూడ చౌరస్తాలో సీఎంఆర్ జ్యువెలరీ ఎదురుగా(పైవంతెన కింద), షేక్‌పేట్ పైవంతెన కింద, సత్యం థియేటర్, బజార్‌ఘాట్‌లోని మల్లేపల్లి వార్డు ఆఫీసు, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, ఎంజీబీఎస్ సమీపంలోని స్టేట్ లైబ్రరీ ముందు ఏర్పాటు చేశారు.జూకీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హిమయత్‌నగర్, లిబర్టీ చౌరస్తాలోని టీడీడీ ఆలయం, లిబర్టీ చౌరస్తాలోని వన్ ప్లస్ స్టోర్, మెహిదీపట్నం (ఈ-అజిజియా మసీదు)లో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే కింద, బషీర్‌బాగ్ పైవంతెన నుంచి లిబర్టీ చౌరస్తా వరకు, అబిడ్స్ తాజ్‌మహల్ హోటల్, అబిడ్స్‌లోని చర్మాస్, అబిడ్స్ బ్లూ సీ రెస్టారెంట్, అబిడ్స్ బ్లూ సీ రెస్టారెంట్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

# గుడికొచ్చిన మహిళను చంపిన పూజారి.. మూడ్రోజులు గర్భగుడిలోనే.. కోర్టు సంచలన తీర్పు




హైదరాబాద్: చెడు వ్యసనాలకు బానిసైన ఓ పూజారి దారుణ హత్యకు పాల్పడ్డాడు. బంగారు నగల కోసం గుడికి వచ్చిన ఓ మహిళను కిరాతకంగా చంపేశాడు. నగలు దోచుకొని మృతదేహాన్ని మూడ్రోజుల పాటు గర్భగుడిలోనే ఉంచి ఆ తర్వాత మాయం చేశాడు. 2022లో మేడ్చల్ జిల్లాలో ఈ ఘటన సంచలనం సృష్టించగా.. తాజాగా జిల్లా కోర్టు హత్య చేసిన పూజారికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది.బంగారు నగల కోసం గుడికి వచ్చిన ఓ మహిళను ఆలయ పూజరి దారుణంగా హత్య చేశాడు. 2022లో మేడ్చల్ మల్కాజిగిరిలో ఈ ఘటన చోటు చేసుకోగా.. తాజాగా మల్కాజిగిరి జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్యచేసిన పూజారి మురళీకృష్ణకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. దాంతో పాటుగా.. రూ.7 వేల ఫైన్ విధిస్తూ న్యాయమూర్తి డి.కిరణ్‌కుమార్ తీర్పును వెలువరించారు. ఘటన వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లా బాల సుబ్బయ్య నగర్‌కు చెందిన అనుమాల మురళీకృష్ణ అలియాస్ కిట్టు మల్కాజిగిరిలోని విష్ణుపురిలో నివాసం ఉండేవాడు. స్థానికంగా ఉన్న స్వయంభూ సిద్ధివినాయక గుడిలో పూజారిగా విధులు నిర్వహించేవాడు.అయితే మురళీకృష్ణ చెడు వ్యసనాలకు అలవాటు పడి లక్షల్లో అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక చోరీకి ప్లాన్ చేశాడు. విష్ణుపురి ఎక్స్‌టెన్షన్‌లో నివాసం ఉంటున్న గోర్తి వెంకట నారాయణ మూర్తి భార్య ఉమాదేవి ప్రతి రోజూ ఆలయానికి వచ్చేది. దీంతో ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలపై పూజారి మురళీకృష్ణ కన్నుపడింది. ఆ నగలు దొచుకునేందుకు ఛాన్స్ కోసం వేచి చూశాడు. అదే ఏడాది ఏప్రిల్ 18 రాత్రి 7.30 గంటలకు ఆలయానికి వచ్చిన ఉమాదేవిని గర్భగుడిలోనికి వెళ్లి దర్శనం చేసుకోమని చెప్పాడు. ఆమె లోపలికి వెళ్లి దేవుడికి దండం పెడుతుండగా.. ఆ సమయంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో ఐరన్ రాడ్డుతో తలపై మోది దారుణంగా హత్య చేశాడు.అనంతరం ఉమాదేవి ఒంటిపై ఉన్న బంగారు నగలను కాజేశాడు. మృతదేహాన్ని ఆలయం గర్భగుడిలోనే డ్రమ్ములో కుక్కి దాచిపెడ్డాడు. ఆ తర్వాత మూడు రోజుల పాటు గుడికి తాళాలు వేసి ఉంచాడు. అప్పటికే గుడికి వెళ్లిన ఉమాదేవి కనిపించటం లేదని.. మృతురాలి భర్త ఫిర్యాదుతో మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఆ తర్వాత శవం దుర్వాసన వస్తుండటంతో మృతదేహాన్ని పూజారి గుడి వెనుక ఉన్న చెట్ల పొదల్లో పడేశాడు. కేసు విచారణ చేపట్టిన పోలీసులు.. మృతురాలి చెప్పులు ఆలయం బయట లభించడం, పూజారి పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో అతడ్ని అదుబులోకి తీసుకున్నారు.పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో నగల కోసమే ఉమాదేవిని హత్య చేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. అతనిపై పలు సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు జైలుకు పంపారు. తాజాగా.. పోలీసులు ఛార్జ్‌షీట్ సమర్పించగా.. వాదనలు విన్న న్యాయస్థానం అతడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు.


రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Crimes On Children: Indian Man Arrested in USA?



It is already known that the United States has very strict roles and regulations against crimes on children. Now an Indian man has been arrested by the United States authorities for committing crimes against kids.U.S. immigration authorities have detained an Indian national named Vodela Yashaswi Kottapalli in New Jersey on serious criminal allegations. According to officials from the U.S. Immigration and Customs Enforcement (ICE), he is accused of the sexual assault of a child under 13, along with charges of larceny linked to shoplifting and public disorder.ICE has described him as an undocumented immigrant, and because of the nature of the accusations, he has been taken into custody and is set to remain detained while legal proceedings continue. These charges are still allegations, and the case will be decided by the U.S. judicial system through normal court processes. Because he is not a U.S. citizen and is accused of serious offenses particularly those involving a minor ICE has also initiated deportation (removal) proceedings against him under U.S. immigration law.This means that as his criminal case moves forward, immigration courts will also determine whether he should be removed from the United States and sent back to India once legal requirements are met.This incident comes amid a broader trend of increased deportations of Indian nationals from the United States, especially those facing criminal or immigration violations.

# Court Order Out: Will Legendary Ilaiyaraaja Slow Down?



In the recent past, legendary music composer, Ilaiyaraaja has been in the middle of several controversies as he had been serving legal notices to filmmakers who are using his songs illicitly.Now, the copyright battle between legendary composer Ilaiyaraaja and music label Saregama has taken a serious turn. The Delhi High Court recently passed a restraining order against Ilaiyaraaja, stopping him from using songs from 134 films.his came after Saregama approached the court claiming that it owns the copyrights to the songs from these films and that the composer does not have the legal right to commercially exploit them without permission.In the past few months, Ilaiyaraaja had sent legal notices to several film producers and production houses, objecting to the use of his compositions in new projects, re releases, and digital platforms without his consent.He had also reportedly demanded royalty payments for the reuse and streaming of his songs, asserting his moral and author rights as the original composer. These notices created widespread debate in the film industry, especially in the South, where many filmmakers argued that audio rights had already been assigned to music companies decades ago.With the court's latest order, the dispute has now entered a more intense legal phase. The final outcome will likely have a long term impact on music rights, royalties, and composer protections in Indian cinema.

# Green Tribute On KCR's 72nd Birthday



The 72nd birthday of K Chandrashekar Rao was marked by a large-scale environmental tribute, as 10,000 mangrove saplings were planted in the Sundarbans under the leadership of Joginapalli Santosh Kumar.The initiative transformed a celebratory occasion into a climate-focused campaign, symbolically extending the green philosophy associated with KCR's governance. Mangroves in the delta serve as natural shields- weakening cyclone winds, reducing tidal surges, filtering pollutants and storing carbon far more efficiently than most terrestrial forests, making the plantation both symbolic and scientifically significant.Environmental conservation remained a defining feature during KCR's tenure in Telangana, where afforestation and ecological restoration were pursued alongside welfare and infrastructure development. The flagship programme Telangana Ku Haritha Haram aimed at expanding forest cover, improving groundwater recharge, protecting biodiversity and strengthening climate resilience in the young state.Inspired by this vision, the Green India Challenge mobilised youth, public representatives and civil society across the country, resulting in the plantation of millions of saplings and rejuvenation of thousands of water bodies.By choosing a fragile coastal ecosystem already affected by cyclones such as Cyclone Amphan and Cyclone Yaas, organisers highlighted a long-term commitment- not merely to planting trees, but to safeguarding natural buffers that protect communities from escalating climate threats.The effort also carried a broader message- local environmental success should inspire national participation, encouraging youth, institutions and communities to share collective ecological responsibility and pass environmental awareness to future generations.


# W*ed Offered on Shivaratri: Hyderabad Police Furious!

The Hindu community got to celebrate your auspicious occasion of Maha Shivaratri on February 15, and this is a day of great pride and celebration to the entire community. But something detrimental happened in Telangana, which has triggered Hyderabad police commissioner Sajjanar.Posting a video of a couple of individuals offering w*ed to Shiva idol on the occasion of Shivaratri, Sajjanar stated "Is making reels in front of God while displaying drugs the new way to become famous? Is this what people are willing to do for attention?"Maha Shivaratri is a sacred festival that represents devotion, purity, and the path to spiritual freedom. On such a holy day, showing intoxicating substances in the name of divine offering is not bold or creative. It is deeply disrespectful and irresponsible. Calling it content or fun does not change the fact that it is a serious offense, the commissioner pointed out Do you think this is an act of courage? It is not. It is a dangerous mistake that can destroy your future. If the NDPS Act is applied, the consequences are severe. A single reckless video made for likes and views can lead to criminal charges, arrest, and lifelong regret. For likes, do not forget your values.For views, do not abandon your principles. For



reels, do not ruin your reputation. For temporary excitement, do not sacrifice your golden future, the Hyderabad Police Commissioner said as he want everyone of serious consequences for such activities.Social media should be a platform to showcase creativity and talent, not a gateway to addiction or unlawful behavior. Momentary fame is never worth permanent damage. Such actions will not be tolerated, and strict legal action will be taken against those responsible.


# Bill Gates Missing At AI Summit In India: Why So Sudden?



Global entrepreneur, Bill Gates is currently in India and he even to Andhra Pradesh and Delhi yesterday. The purpose of this visit is to take part in the AI that is currently being held in India and Bill Gates is one of the special guests for the same.And now, reports suggest that Bill Gates will not be attending the upcoming India AI Impact Summit 2026 in New Delhi. Government sources indicated that his name is no longer on the official list of speakers and guests expected at the major artificial intelligence event.The development comes after renewed public discussion around documents linked to Jeffrey Epstein. Recent media attention surrounding previously released files has once again brought global scrutiny to several high profile individuals.Although there has been no new legal action involving Gates, the controversy has led to public debate and criticism on social media.According to reports, officials felt that it would be more appropriate for Gates to stay away from the summit in the present situation. The decision is said to be based on the sensitive nature of the discussions and the importance of maintaining focus on technology and innovation rather than unrelated controversies.However, there have also been indications from sources close to his foundation suggesting that the situation may have been misunderstood. Some reports claim that internal scheduling changes could also be a reason for his absence.As of now, there has been no detailed public statement directly from Gates regarding the matter. The summit is expected to proceed with other global leaders and technology experts in attendance.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# మాకు ఆ దేవుడే దిక్కు: ఆస్ట్రేలియా కెప్టెన్



తమకు ఆ దేవుడే దిక్కు అని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ అన్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భవిష్యత్తు దేవుడిపైనే ఆధారపడి ఉందని చెప్పాడు. గ్రూప్-బీలో భాగంగా పల్లెకెలె వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది.ఈ టోర్నీలో ఆసీస్‌కు ఇది వరుసగా రెండో పరాజయం. జింబాబ్వే చేతిలోనూ ఆసీస్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలవ్వడంతో ఆసీస్ సూపర్-8 అవకాశాలు గల్లంతయ్యాయి.శ్రీలంక చేతిలో ఎదురైన పరాజయంపై మిచెల్ మార్ష్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయామని అంగీకరించాడు. 'ఇది పోరాడే లక్ష్యమని నేను భావించాను. కానీ ఓటమిపాలవ్వడం తీవ్ర నిరాశ కలిగించింది. శ్రీలంక అద్భుతంగా ఆడింది. సమష్టి ప్రదర్శనతో మమ్మల్ని ఓడించింది. మేం అత్యుత్తమంగా ఆడితే భారీ స్కోర్లు చేయగలమని మాకు తెలుసు. కానీ ఇన్నింగ్స్ చివరిలో మేం పట్టు కోల్పోయాం.సరైన భాగస్వామ్యాన్ని నిర్మించలేకపోయాం. శ్రీలంక బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మాకు లభించిన ఆరంభంతో పోలిస్తే.. మేం చాలా తక్కువ స్కోర్ చేశాం. శ్రీలంక మమ్మల్ని అన్ని విషయాల్లో ఓడించిందనే విషయం తప్ప చెప్పడానికి ఇంకేం లేదు.మా జట్టు ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉంది. ఇక మా భవిష్యత్తు దైవాధీనం. డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ చాలా భావోద్వేగానికి గురవుతున్నారు. మేం మా అత్యుత్తమ ఆటను ప్రదర్శించలేకపోయాం. ఇప్పుడు జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ ఫలితంపై ఆశతో ఎదురుచూస్తున్నాం. కానీ ప్రస్తుతానికైతే చాలా నిరుత్సాహంగా ఉంది.'అని మిచెల్ మార్ష్ ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ మార్ష్(27 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54), ట్రావిస్ హెడ్(29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. శ్రీలంక బౌలర్లలో దుషన్ హేమంత(3/37) మూడు వికెట్లు తీయగా.. దుష్మంత చమీర(2/36) రెండు వికెట్లు పడగొట్టాడు. మహీష్ తీక్షణ, దునిత్ వెల్లలగే, కామిందు మెండీస్ తలో వికెట్ తీసారు.అనంతరం శ్రీలంక 18 ఓవర్లలో 2 వికెట్లకు 184 పరుగులు చేసింది. పాతుమ్ నిస్సంక(52 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 100 నాటౌట్) అజేయ శతకంతో సత్తా చాటగా.. కుశాల్ మెండీస్(38 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో రాణించాడు. పవన్ రత్నాయకే(15 బంతుల్లో 6 ఫోర్లతో 28 నాటౌట్) దూకుడుగా ఆడాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మార్కస్ స్టోయినీస్(2/46) రెండు వికెట్లు తీసాడు.

# పాక్‌తో ఫైనలా? అది వేస్ట్ ముచ్చట.. ఓర్నీ.. గాలి తీసేసిండు బ్రో!

టీ20 వరల్డ్ కప్ 2026 నాకౌట్ దశలో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడటం తనకు ఇష్టం లేదని భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కుండబద్దలు కొట్టారు. సాధారణంగా అభిమానులు భారత్-పాక్ ఫైనల్ ఆడాలని కోరుకుంటారు.. కానీ అశ్విన్ మాత్రం అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. లీగ్ దశలో భారత్ చేతిలో పాక్ ఘోరంగా ఓడిపోయిందని.. ఒకవేళ వారు ఫైనల్ వరకు వస్తే తమ వ్యూహాలను మార్చుకుని మరింత పట్టుదలగా వచ్చే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే సెమీస్ లేదా ఫైనల్లో పాక్ కంటే మరే ఇతర జట్టునైనా ఎదుర్కోవడం ఉత్తమమని రవిచంద్రన్ అశ్విన్ పేర్కొన్నారు.ప్రస్తుతం టీ20 క్రికెట్లో భారత్ స్థాయికి, పాకిస్థాన్ స్థాయికి అస్సలు పోలికే లేదని అశ్విన్ విశ్లేషించారు. టీమిండియా ఇప్పుడున్న ఫామ్ చూస్తుంటే పాకిస్థాన్ కంటే ఒకటి లేదా రెండు ఖండాలమేర ముందు ఉందని ఎద్దేవా చేశారు. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియం పిచ్ చాలా కఠినమైనదని.. అక్కడ భారత్ చేసిన 175 పరుగులు సాధారణ పిచ్‌లపై 250 పరుగులతో సమానమని ఆయన వివరించారు. పాకిస్థాన్ బ్యాటర్లు కనీసం పోరాటం కూడా చేయకుండా 114 పరుగులకే ఆలౌట్ అవ్వడం వారి వైఫల్యానికి నిదర్శనమని అశ్విన్ అనడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ప్రదర్శన ఎంత పేలవంగా ఉందంటే.. టెస్టు క్రికెట్‌లో లాగా టీ20ల్లో కూడా ఫాలో-ఆన్ నిబంధన ఉంటే బాగుండేదని అశ్విన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో పాక్ ఏ దశలోనూ ఒత్తిడిని తట్టుకోలేకపోయిందని.. ఒకవేళ భారత్ మరో 20 పరుగులు అదనంగా చేసి ఉంటే వారు ఇన్నింగ్స్ ఓటమిని మూటగట్టుకునే వారని విమర్శించారు. పాక్ బ్యాటర్లలో కనీసం మ్యాచ్‌ను ముగించాలనే తపన కూడా కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ తన పాత తప్పులనే మళ్లీ మళ్లీ పునరావృతం చేస్తున్నారని రవిచంద్రన్ అశ్విన్ విమర్శించారు. ముఖ్యంగా జస్ప్రీత్ బూమ్రా బౌలింగ్‌లో బాబర్ ఆడుతున్న తీరు ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం బుమ్రా బౌలింగ్‌లో ఏ విధంగానైతే థర్డ్ మ్యాన్ దిశగా బంతిని నెట్టి ఔట్ అయ్యారో.. ఇప్పుడు కూడా అదే షాట్ ఆడి వికెట్ పారేసుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి బ్యాటర్ అనిపించుకునే వ్యక్తి ఒకే రకమైన తప్పుతో పదే పదే ఔట్ అవ్వడం ఏంటని అశ్విన్ ప్రశ్నించారు.పాకిస్థాన్ జట్టులో వ్యూహాత్మక లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని రవిచంద్రన్ అశ్విన్ అన్నారు. మిడిలార్డర్‌లో మహమ్మద్ నవాజ్ వంటి ఆటగాళ్లు క్రీజులోకి వచ్చినప్పుడు కనీసం పరుగులు చేసే ప్రయత్నం చేయకుండా డిఫెన్స్‌కే పరిమితం కావడం టీ20 ఫార్మాట్‌కే విరుద్ధమని ఆయన మండిపడ్డారు. భారత బౌలర్ల ధాటికి పాక్ ఆటగాళ్లు చేతులెత్తేశారని.. ఇలాంటి ఆటతీరుతో టీమిండియాకు సవాల్ విసరడం అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాక్ జట్టు సూపర్-8 రేసులో నిలవాలంటే నమీబియాతో జరిగే మ్యాచ్‌లో భారీ విజయం సాధించాల్సిన ఒత్తిడిలో ఉందని అశ్విన్ ముగించారు.

# రిలీజ్ ఫైట్..'టాక్సిక్' టీమ్‌లో అసహనం?



రెండు సంచలన చిత్రాలు ఒకే రోజు బరిలోకి దిగితే అది ప్రేక్షకులకు ఓ ఫెస్టివెల్‌లా ఉంటుంది కానీ మేకర్స్‌కి మాత్రం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇప్పుడు ఇదే పరిస్థితిని యష్ 'టాక్సిక్' టీమ్ ఎదుర్కొంటోంది. బాలీవుడ్ క్రేజీ హీరో రణ్‌వీర్‌సింగ్ కథానాయకుడిగా నటిస్తున్న హైలీ టాక్ట్ స్పై యాక్షన్ డ్రామా -ధురంధర్ 2 ది రివేంజ్-. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సంచలనం సృష్టించిన 'ధురంధర్' మూవీకిది సీక్వెల్. రాకంటెంట్‌తో విడుదలై ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారి బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది.దీంతో దీనికి సీక్వెల్‌గా రూపొందుతున్న 'ధురంధర్ 2: ది రివేంజ్'పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఈ మూవీని మార్చి 19న బారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేస్తున్నారు. ఇదే రోజున రాకింగ్ స్టార్ యష్ నటించిన 'టాక్సిక్' రిలీజ్ అవుతోంది. ఉత్తరాదిలో గుడిపడ్వా, దక్షిణాదిలో ఉగాది సెలవులు ఉండటంతో ఈ రెండు సినిమాలకు బాగా కలిసి వస్తుందని భావించి రెండు సినిమాల మేకర్స్ మార్చి 19ని ఫైనల్ చేసుకున్నారు. ఇదే డేట్‌కు అడివి శేస్ -డెకాయిట్-ని రిలీజ్ చేయాలనుకున్నారు. అయితే అదే సమయంలో 'ధురంధర్ 2' రిలీజ్ అవుతోందని తెలిసి దాన్ని పోస్ట్ పోన్ చేశారు.ఈ నేపథ్యంలోనే యష్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' రిలీజ్ కూడా వాయిదా పడుతుందనే వాదనలు వినిపించాయి. అయితే టీమ్ మాత్రం వెనక్కి తగ్గడానికి, తమ సినిమా విడుదలని వాయిదా వేయడానికి ఇష్టపడటం లేదు. అనుకున్న ప్రకారయే 'ధురంధర్ 2' వచ్చానా 'టాక్సిక్'ని రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. 'ధురంధర్ 2' పోటీ కారణంగా, దానిపై ఉండే క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని టాక్సిక్ రిలీజ్‌ని యష్ వాయిదా వేస్తాడని అంతా అనుకున్నారు కానీ ఇందుకు యష్ ఏమాత్రం సిద్ధంగా లేడని ఇన్ సైడ్ టాక్.'టాక్సిక్' రిలీజ్ డేట్‌ని మేకర్స్ డిసెంబర్‌లోనే ప్రకటించారు. అయితే అదే డేట్‌ని 'ధురంధర్ 2' కూడా లాక్ చేయడంతో అడివి శేష్ తరహాలో యష్ కూడా వెనక్కి తగ్గుతాడని, పోటీ నుంచి తప్పుకుంటాడని అంతా అనుకున్నారు కానీ అది జరగదని తెలుస్తోంది. కారణం 'కేజీఎఫ్' రిలీజ్ తరువాత యష్ సినిమా కోసం అభిమానులు, సినీ లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో -ధురంధర్ 2- కోసం రిలీజ్ డేట్‌ని మార్చడం వారిని తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.సంప్రదించకుండానే -ధురంధర్ 2- రిలీజ్ డేట్‌ని బాలీవుడ్ మేకర్స్ ప్రకటించడం -టాక్సిక్- ప్రొడ్యూసర్స్‌ని తీవ్ర అసహనానికి గురి చేసినట్టుగా తెలుస్తోంది. ముందుగా రిలీజ్ డేట్‌లపై రెండు సినిమాలకు సంబంధించిన మేకర్స్ చర్చించుకుని ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదని కొంత మంది అంటున్నారు. అయితే దక్షిణాదిలో ఓ స్టార్ సినిమా రిలీజ్ అవుతోందంటే అదే సమయంలో మరో స్టార్ సినిమా రిలీజ్ కాదు. ఇద్దరి సినిమాలు క్లాష్ కాకుండా ముందు కూర్చుని సమన్వయం చేసుకుంటారు. కానీ ఇలాంటి వాతావరణం బాలీవుడ్‌లో లేదు. అందు వల్లే -టాక్సిక్-ని లెక్కలోకి తీసుకోకుండా -ధురంధర్ 2- మేకర్స్ రిలీజ్ డేట్‌ని ప్రకటించారని కొంత మంది వాదిస్తున్నారు. ఓవరాల్‌గా -ధురంధర్ 2- మార్చి 19న రిలీజ్ అవుతూ తమ సినిమాకు పోటీపడనుండటం -టాక్సిక్- మేకర్స్‌ని ఇరిటేట్ చేస్తోందని ఇన్ సైడ్ టాక్.

# నానిని పూర్తిగా మార్చేస్తున్న శ్రీకాంత్




నేచురల్ స్టార్ నాని బర్త్ డే ను ది ప్యారడైజ్ టీమ్ ఈసారి మరింత స్పెషల్ గా మార్చబోతుంది. నాని హీరోగా దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దసరా తర్వాత నాని- శ్రీకాంత్ కాంబినేషన్ లో వస్తోన్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోకుండా శ్రీకాంత్ ఈ మూవీని రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే ది ప్యారడైజ్ నుంచి రా స్టేట్‌మెంట్ పేరుతో వచ్చిన టీజర్ కు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆ టీజర్ గ్లింప్స్ చూసినప్పటి నుంచి సినిమా ఎప్పుడెప్పుడు రిలీజవుతుందా అని నాని ఫ్యాన్స్ తో పాటూ మూవీ లవర్స్ కూడా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ఆయా షేర్ ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేయనున్నట్టు చిత్ర యూనిట్ అనౌన్స్ చేసింది.ఈ సాంగ్ లో నానిని లార్జర్ దెన్ లైఫ్ అవతార్‌లో చూపించనున్నారని, ఈ పాటతోనే సినిమా ప్రమోషన్స్ కు ఘనంగా శ్రీకారం చుట్టాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. భారీ సెట్‌లో వందలాది డ్యాన్సర్లతో ఈ సాంగ్ ను షూట్ చేసినట్టు తెలుస్తోంది. మూవీ టోన్ కు సరిపోయేలా మంచి విజువల్ ట్రీట్ గా ఈ సాంగ్ ను డిజైన్ చేశారట. ఈ సాంగ్ కోసం నాని ప్రెజెన్స్, ఎనర్జీ హైలైట్ అయ్యేలా స్టెప్పులను కంపోజ్ చేశారని, చూడగానే ఆ స్టెప్పులు అందరికీ నచ్చేస్తాయని మూవీ యూనిట్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది.అనిరుధ్ అందించిన హై ఓల్టేజ్ మ్యూజిక్, దానికి తగ్గట్టు సుధన్ మాస్టర్ మాస్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంటాయని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ఆల్రెడీ అనిరుధ్- నాని కాంబినేషన్ పై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉండగా, ఈ ఇంట్రో సాంగ్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉండబోతుందని అంటున్నారు. పక్కింటి అబ్బాయిలాగా ఉండే నానిని ఆల్రెడీ దసరా సినిమా కోసం మాస్ హీరోగా మార్చి, ఆ సినిమాతో మంచి సక్సెస్ ను అందుకున్న శ్రీకాంత్, ఇప్పుడు ది ప్యారడైజ్ లో మరింత కొత్తగా ప్రెజెంట్ చేయబోతుండటం చూస్తుంటే నానిని, శ్రీకాంత్ పూర్తిగా మార్చేస్తున్నట్టు అనిపిస్తోంది.మరోవైపు నాని బర్త్ డే సందర్భంగా రిలీజ్ కానున్న ఆయా షేర్ సాంగ్ తో సోషల్ మీడియాలో భారీ ట్రెండ్ క్రియేట్ చేయాలని ఫ్యాన్స్ రెడీ అవుతున్నారు. వాస్తవానికి ది ప్యారడైజ్ మార్చిలోనే రిలీజవాల్సింది కానీ అవుట్‌పుట్ లో కాంప్రమైజ్ అవడం ఇష్టం లేక డైరెక్టర్ శ్రీకాంత్ షూటింగ్ కు కాస్త ఎక్కువ టైమ్ తీసుకోవడంతో సినిమా ఆగస్ట్ 21కి వాయిదా పడింది. ది ప్యారడైజ్ ను దసరా సినిమాను నిర్మించిన సుధాకర్ చెరుకూరి తన బ్యానర్ ఎస్ఎల్‌వి సినిమాస్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# మెగా హీరోతో మారుతి కామెడీ థ్రిల్లర్?



కెరీర్ ప్రారంభంలో చిన్న బడ్జెట్ ఇనిమాలతో బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టించిన డైరెక్టర్ మారుతి. కేవలం రూ.54 లక్షల బడ్జెట్‌తో -ఈరోజుల్లో- మూవీని రూపొందించి రూ.10 కోట్లకు పైనే వసూళ్లని రాబట్టి అందరిని ఔరా అనిపించాడు. బస్‌స్టాప్, భలే భలే మగాడివోయ్, ప్రేమకథా చిత్రమ్, మహాను భావుడు వంటి సినిమాలతో వండర్స్ క్రియేట్ చేశాడు. ఇందులో నానితో రూపొందించిన -భలే భలే మగాడివోయ్- పది కోట్ల లోపు బడ్జెట్‌తో నిర్మిస్తే ఊహించిన స్థాయిలో లాభాల్ని తెచ్చి పెట్టింది. కేవలం రెండే రెండు కోట్లతో తీసిన -ప్రేమ కథా చిత్రమ్- ఏకంగా రూ.20 కోట్లు తెచ్చి పెట్టింది.చిన్న సినిమాలతో భారీ లాభాల్ని అందించి దర్శకుడిగా ఇండస్ట్రీలో ప్రత్యేకతను చాటుకున్నాడు. చిన్న బడ్జెట్ సినిమాలతో అద్భుతాలు సృష్టించిన మారుతి పెద్ద స్టార్‌ల కోసం పరుగెత్తే క్రమంలో దెబ్బలు తినడం మొదలు పెట్టాడు. విక్టరీ వెంకటేష్‌తో -బాబు బంగారం-, అక్కినేని నాగచైతన్యతో చేసిన -శైలజారెడ్డి అల్లుడు-, మ్యాచో మ్యాన్ గోపీచంద్‌తో చేసిన -పక్కా కమర్షియల్- వంటి సినిమాలు ఇందుకు బిగ్ ఎగ్జాంపుల్‌గా నిలిచాయి. నాలుగేళ్లు టైమ్ తీసుకుని పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో చేసిన కామెడీ హారర్ థ్రిల్లర్ -రాజాసాబ్- కూడా ఇదే ఫలితాన్ని అందించి షాక్ ఇచ్చింది.అనుకున్న కథని అనుకున్న విధంగా తెరపైకి తీసుకెళ్లి ఉంటే మరో -ప్రేమకథా చిత్రమ్- తరహాలో -ది రాజాసాబ్- బ్లాక్ బస్టర్ అనిపించుకునేది. కానీ అది జరగకపోవడం వల్లే సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఫ్లాప్‌గా నిలిచి డైరెక్టర్‌గా మారుతి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. దీంతో మళ్లీ మారుతి తన పాత స్కూల్ స్టైల్లోనే కామెడీ థ్రిల్లర్‌తో ప్రేక్షకులని ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. -ది రాజాసాబ్- తరువాత మారుతి మెగా హీరోతో సినిమా చేయబోతున్నాడని వార్తలు షికారు చేస్తున్న విషయం తెలిసిందే.అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, తాను త్వరలోనే తన నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి ప్రకటిస్తానని మారుతి ఇటీవల వెల్లడించారు. కానీ మెగా హీరోతో మాత్రం ప్రాజెక్ట్ చేస్తున్నట్టుగా ప్రకటించలేదు. అయినా సరే మారుతి ప్రాజెక్ట్‌పై వార్తలు ఆగడంలేదు జోరుగానే వినిపిస్తున్నాయి. డైరెక్టర్ మారుతి తన నెక్స్ట్ మూవీని మెగాహీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో చేయబోతున్నాడని, ఇప్పటికే తనని ఫైనల్ చేసుకున్నాడని, ఈ మూవీని మైత్రీమూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారని తెలిసింది. ఈ సారి కూడా మారుతి కామెడీ థ్రిల్లర్ స్టోరీనే ఈ మూవీకి ఎంచుకున్నాడట.ఈమూవీతో మళ్లీ మ్యాజిక్ చేసి ట్రాక్‌లోకి వచ్చేస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM